సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

visit us @ http://suryaepaper.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.



సంపుటి 19 | సంచిక 88

ఆదివారం | 18 జనవరి 2026 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 8.00


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - హేమంతరుతువు, పుష్య మాసం బహళ పక్షం అమావాస్య రా.1.17, పూర్వాషాఢ ఉ.10.41, వర్జ్యం రా.7.13 నుంచి 8.56 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.07 నుంచి 4.51 వరకు

## బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం రావాలి

● ఇందుకు సమయం ఆసన్నమైంది ● బెంగాల్‌లోని మాల్దాలో పర్యటించిన ప్రధాని మోడీ ● టీఎంసీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ప్రధాని




బెంగాల్ ప్రజలు నిజమైన మార్పును కోరుకుంటున్నారని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాల్సిన సమయం వచ్చిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. టీఎంసీ అవినీతి, హింసతో నిండిన పార్టీ అని మండిపడ్డారు. బిహార్‌లో ఎన్‌డీఏ విజయం సాధించిందని, ఇప్పుడు బెంగాల్ సమయం వచ్చిందని స్పష్టం చేశారు. శనివారం బంగాల్‌లోని మాల్దాలో పర్యటించిన ప్రధాని మోడీ హౌవ్ డా- అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య తిరిగే వందే భారత్ తొలి స్లీపర్ రైలును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పబ్లిక్ మీటింగ్ ఆయన మాట్లాడారు. శనివారం నుంచి వందేభారత్ స్లీపర్ క్లాస్ రైళ్లు బంగాల్‌లోని హౌరా నుంచి అసోంలోని గువహతి మధ్య రాకపోకలు సాగిస్తాయని ప్రధాని మోడీ వెల్లడించారు. కాళీ మాతకు నెలవైన పుణ్యభూమిని కామాఖ్య మాత పూజలు అందుకునే పుడమితో ఈ రైలు అనుసంధానిస్తుందని చెప్పారు.

6లో

## నేడు దావోస్‌కు సీఎం చంద్రబాబు

● ప్రపంచ ఆర్థిక సదస్సులో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు ● ఐబీఎం, గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మేర్స్క్ సంస్థల సీఈఓలతో చర్చలు ● స్విట్జర్లాండ్, యూఏఈ సహా వివిధ దేశాల ప్రతినిధులతో సమావేశాలు ● తొలిరోజు 20 దేశాలకు చెందిన ఎన్నార్టీలతో తెలుగు డయాస్పోరా కార్యక్రమం ● 4 రోజుల పర్యటనలో 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం ● 23వ తేదీన భారత్‌కు తిరిగి రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



2లో

వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం ఆదివారం దావోస్ బయల్దేరి వెళ్లనుంది. 4 రోజుల పాటు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి ముఖాముఖి భేటీలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి ఢిల్లీ వెళ్లనున్న సీఎం..అక్కడి నుంచి జ్యూరిచ్‌కు వెళ్తారు. ఢిల్లీలో 19 తేదీన రాత్రి 01.45 గంటలకు బయల్దేరి ఉదయం జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకుంటారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మృదుల్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిధిమా లుల్లా, స్వనీత్ సింగ్‌లు కూడా ముఖ్యమంత్రితో సమావేశం అవుతారు.

## 150 వసంతాల వందేమాతరం థీమ్‌తో రిపబ్లిక్‌డే పరేడ్



6లో

● వారసత్వాన్ని చాటేలా 30 శకటాల ప్రదర్శన ● దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న రిపబ్లిక్‌డే పరేడ్ ● జాతీయ గేయం వందేమాతరానికి సంబంధించిన పెయింటింగ్‌ల ప్రదర్శన ● సాంస్కృతిక కళా ప్రదర్శనలు

## ఇరాన్‌లో 800 మందికి ఉరిశిక్ష రద్దు

● ఇరాన్ నిర్ణయాన్ని ఎంతో గౌరవిస్తున్నట్లు పేర్కొన్న ట్రంప్ ● అమెరికా అధ్యక్షుడి కీలక వ్యాఖ్యలు

ఇరాన్ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో అరెస్టైన 800 మందికి విధించాల్సిన ఉరిశిక్షలను ఇరాన్ ప్రభుత్వం రద్దు చేసిందని ట్రంప్ వెల్లడించారు.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సొంత ప్యాలెస్‌లకు వేల కోట్లు ప్రజా రాజధానికి సున్నాలా?

● నాడు అసెంబ్లీలో జై.. అధికారం రాగానే నై.. ఇది కదా అసలైన వంచన! ● పీపీపీ విధానంలో వచ్చే సంస్థలను మేం వస్తే అరెస్ట్ చేస్తాం అని బెదిరించడం జుగుప్సాకరం ● కులాల మధ్య చిచ్చు.. ప్రాంతాల మధ్య విషం.. ఇదే జగన్ రెడ్డి నీచ రాజకీయం! ● 11 సీట్లకు పడిపోయినా ఇంకా మీ తాచుపాము బుద్ధి మారకపోవడం దౌర్భాగ్యం ● సమాచార శాఖ, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజా రాజధాని అమరావతితోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సమాచార శాఖ, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిగారు స్పష్టం చేశారు. శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. హెల్దీ హ్యాపీ వెల్తీ స్టేట్ అనే నినాదంతో ముందుకెళ్తున్న కూటమి ప్రభుత్వ పాలనలో గత మూడు రోజులుగా రాష్ట్రమంతా సంక్రాంతి సంబరాలు ఆనందంగా జరుపుకోవడం నిజంగా హర్షణీయం.



2లో

## పబ్లిసిటీ వద్దంటున్న మంత్రి నారా లోకేష్

● విమర్శలెన్ని వచ్చినా రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు ● మంగళగిరిని అగ్రపథాన నిలిపేందుకు కృషి ● విపక్షాలు తమ పనుల్లో లోపాలుంటే చూపాలని వినతి



2లో

ఏపీ రాజకీయాల్లో తన మార్క్ చూపిస్తూ ముందుకు వెళ్తున్న మంత్రి నారా లోకేశ్.. విమర్శలు లెక్కచే యకుండా సాగుతున్నారు. ఎవరు ఏమైనా అనుకోని పెద్దగా పట్టించుకోనంటూ కొట్టిపారేస్తున్నారు. తనకు ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజల సుఖశాంతులే తనకు ముఖ్యమని, నమ్మి గెలిపించిన వారికి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని అంటున్నారు. అప్పుడే వారిని మరోసారి ఓట్లు అడిగేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నట్టు తెలుస్తున్నది.

## పట్టాలెక్కిన తొలి వందేభారత్ స్లీపర్ రైలు



6లో

### జెండా ఊపిన ప్రధాని మోడీ

భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌవ్‌డా-అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది.

## అంతా ఇంతే!




అలా మరిచిపోయే జగన్ ఓడిపోయారు సార్ !

## తెలుగు గడ్డపై పచ్చని విప్లవం

● మన కాకినాడ ఇక ప్రపంచానికే ఇంధన గని! ● సంక్రాంతి వెలుగుల్లో సరికొత్త చరిత్ర.. ఏపీ యువత భవిష్యత్తు మార్చనున్న ఏఎమ్ గ్రీన్ ● కరెంటు కష్టాలు తీర్చి.. కొలువుల పంట పండించడమే నా లక్ష్యం



2లో

## ఏపీ నవశకం పెట్టుబడిదారుల 'భరోసా'

● పర్యావరణానికి 'గ్రీన్' దిక్సూచి! ● గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుతో గ్లోబల్ మ్యాప్‌పై : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




2లో

ఆంధ్రప్రదేశ్‌ను కాలుష్య రహిత ఇంధన హబ్‌గా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక అడుగు వేసింది. కాకినాడలో ఏఎం గ్రీన్ సంస్థ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వ వేధింపులను ఎండగడుతూ, పెట్టుబడిదారులకు పూర్తి భరోసా ఇచ్చారు. రూ.15,600 కోట్ల పెట్టుబడితో ప్రారంభమవుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 వేల మందికి పైగా యువతకు ఉపాధి లభించనుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా సరికొత్త క్లీన్ ఎనర్జీ పాలసీని అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.

## కక్ష సాధింపులకు కూటమి ప్రభుత్వం విరుద్ధం

● పల్నాడు ఘటన రాజకీయంగా మలచే ప్రయత్నం దురదృష్టకరం ● వ్యక్తిగత గొడవకు కుల, రాజకీయ రంగు పులిమే యత్నం ● బీసీలు, బలహీన వర్గాలపై వైసీపీ అఘాయిత్యాలు ప్రజలకు గుర్తున్నాయి ● ప్రజల శాంతి భద్రతలకు చంద్రబాబు నాయుడే భరోసా ● ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



2లో

హత్య రాజకీ యాలు, కక్ష సాధింపులకు కూటమి ప్రభుత్వం విరుద్ధమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న ఒక వ్యక్తిగత ఘటనను రాజకీయ రంగు పులిమి రాష్ట్రంలో ఉద్రిక్తతలు సృష్టించాలనే దురుద్దేశంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేసింది.




# నేడు దావోస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు

● ప్రపంచ ఆర్థిక సదస్సులో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు ● ఐబీఎం, గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మేర్స్క్ సంస్థల సీఈఓలతో చర్చలు ● స్విట్జర్లాండ్, యూఏఈ సహా వివిధ దేశాల ప్రతినిధులతో సమావేశాలు ● తొలిరోజు 20 దేశాలకు చెందిన ఎన్నార్టీలతో తెలుగు డయాస్పోరా కార్యక్రమం ● 4 రోజుల పర్యటనలో 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం ● 23వ తేదీన భారత్‌కు తిరిగి రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం ఆదివారం దావోస్ బయల్దేరి వెళ్లనుంది. 4 రోజుల పాటు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి ముఖాముఖి భేటీలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి ఢిల్లీ వెళ్లనున్న సీఎం..అక్కడి నుంచి జ్యూరిచ్‌కు వెళ్తారు. ఢిల్లీలో 19 తేదీన రాత్రి 01.45 గంటలకు బయల్దేరి ఉదయం జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకుంటారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మృదుల్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిధిమా లుల్లా, స్వనీత్ సింగ్‌లు కూడా ముఖ్యమంత్రితో సమావేశం అవుతారు. అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. మొత్తం 20 దేశాల నుంచి వచ్చే ఎన్ఆర్‌టీలతో నిర్వహించే తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని తెలుగు ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు జ్యూరిచ్ నుంచి రోడ్డు మార్గాన దావోస్ వెళ్తారు. దావోస్‌లో తొలిరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటక విభాగాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో వివిధ దేశాల మధ్య జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం టాటాసన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ కూడా దావోస్ వేదికగా సీఎంతో సమావేశం అవుతారు. విదేశీ మీడియా సంస్థ పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు.

**దిగ్గజ పారిశ్రామిక ప్రతినిధులతో సీఎం ముఖాముఖి**

దావోస్ రెండో రోజు పర్యటనలో భాగంగా హోటల్ మోరోసాని ప్రోమెనేడ్‌లో ఇండియా ఎట్ సెంటర్ జియోగ్రఫీ గ్రోత్ – ఏపీ అడ్వాంటేజ్ పేరిట సీఐఐ నిర్వహిస్తున్న బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అనంతరం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం ఛైర్మన్ సీఈఓ అరవింద్ కృష్ణతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. ఈ భేటీకి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా హాజరుకానున్నారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తోనూ సీఎం సమావేశం కానున్నారు. ముఖాముఖి భేటీల అనంతరం ఏపీ లాంజ్‌లో నిర్వహించనున్న వన్ ఫ్యామిలీ– వన్ ఎంటర్ ప్రెన్యూర్ ప్యానల్ డిస్కషన్‌కు సీఎం హాజరుకానున్నారు. అనంతరం ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ సీఎన్ బీసీ ఇంటర్నేషనల్‌కు కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంక్, అనిల్ మూర్తిలతో సీఎం కొద్దిసేపు సమావేశం అవుతారు. ప్రపంచ ఆర్థిక సదస్సు సెషన్‌లో ఎనర్జీ ట్రాన్సిషన్ లీడర్స్ సమావేశంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. స్విట్జర్లాండ్ ఆర్థిక వ్యవహారాల డిప్యూటీ మినిస్టర్ హెలెన్ బడ్లిజెర్ అర్టెడా, రాయబారి ఆండ్రియా రౌబర్‌తో సీఎం చర్చలు జరుపుతారు. అలాగే స్విట్జర్లాండ్ పార్లమెంటు సభ్యుడు, భారత– స్విస్ ఫ్రెండ్ షిప్ గ్రూప్ అధ్యక్షుడు నిక్ గుగ్గర్ సహా ఇతరులతో సీఎం సమావేశం కానున్నారు. అనంతరం ఎన్విడియా ఉపాధ్యక్షుడు కాలిస్టా రెడ్మండ్‌తో సీఎం భేటీ అవుతారు. ఇజ్రాయెల్ ఆర్థిక పారిశ్రామిక విభాగం మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ ఫిషర్, స్విట్జర్లాండ్‌లో ఇజ్రాయెల్ ఎకనామిక్ ట్రేడ్ మిన్ హెడ్ షిర్ స్లడ్జీ తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరపనున్నారు. రెండో రోజు సాయంత్రం జేఎస్ డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ ఎండీ సజ్జన్ జిందాల్, జెఎస్ డబ్ల్యూ సిమెంట్స్, పెయింట్స్ సంస్థల ఎండీ పార్థ్ జిందాల్‌తోనూ సీఎం భేటీ అవుతారు. అంతర్జాతీయ కంటైనర్ లాజిస్టిక్స్ సంస్థ మోలర్ మేర్స్క్ సీఈఓ విన్సెంట్ క్లెర్క్ తో సీఎం ముఖాముఖి సమావేశం అవుతారు. ఈ రెండు సమావేశాలకూ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కుడా హాజరు కానున్నారు. అనంతరం జూన్ కాక్రిల్ సంస్థ గ్రూప్ సీఈఓ జీన్ లక్ మారాంగేతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. విజన్ టు వెలాసిటీ– డెప్లాయింగ్ ఇన్నోవేషన్ ఎట్ స్కేల్ పేరిట నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతారు.

**ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ చర్చలకు సీఎం హాజరు**

దావోస్‌లో మూడో రోజు వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో జరిగే పారిశ్రామిక పురోగతి అంశంపై నిర్వహించే సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. రైసిస్ ఛైర్మన్ ఫ్రాంక్ రిచర్ తో భేటీ కానున్నారు. తమారా హాస్పిటాలిటీ సంస్థ ఫౌండర్ సృష్టి శిబులాల్, ఆ సంస్థ సీఓఓ కుష్బు అవస్థి, కాలిబో ఏఐ అకాడెమీ సీఈఓ రాజ్ వట్టికుట్టి, స్కాట్ శాండ్స్ఫ్రెఫర్ లు సమావేశం ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతారు. అనంతరం ఏపీ సీఎన్ఎఫ్ నిర్వహించే హీలింగ్ ప్లానెట్ త్రో రీజెనరేటివ్ ఫుడ్ సిస్టమ్స్ పేరిట జరిగే చర్చా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఆ తర్వాత ట్రిలియన్ డాలర్ పైవోట్ రీరైటింగ్ మార్కెట్ సిగ్నల్స్ ఫర్ నేచర్ పాజిటివ్ గ్రోత్ అనే అంశంపై చర్చా కార్యక్రమంలోనూ సీఎం పాల్గొంటారు. బ్లూమ్ బెర్గ్ సంస్థ నిర్వహించనున్న ట్రిలియన్స్ ఆఫ్ డాలర్స్ ఏఐ మూమెంట్ ట్రాన్స్ఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ సెషన్ లో ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. ఏపీ లాంజ్ లో నిర్వహించే బిల్డింగ్ ఇండియా ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో కలిసి సీఎం హాజరు అవుతారు. వాతావరణ మార్పులపై ఫైనాన్సింగ్ రీజెనరేషన్ మొబిలైజింగ్ కేపిటల్ పేరిట నిర్వహించే మరో కార్యక్రమంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. మొత్తంగా దావోస్‌లో 36 కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ప్రభుత్వాల మధ్య జరిగే 3 సమావేశాల్లో పాల్గొంటారు. పారిశ్రామికవేత్తలతో 16 వన్ టు వన్ సమావేశాలు జరగనున్నాయి. 9 రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్లీనరీ సెషన్స్‌లో సీఎం పాల్గొంటారు. సీఎన్బీసీ ఇంటర్నేషనల్ సహా వివిధ అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తారు. పర్యటన తొలి రోజున జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పొరా మీటింగ్‌లో పాల్గొంటారు. జనవరి 22 తేదీన దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని స్విడ్జర్లాండ్ కాలమానం ప్రకారం 2.35 గంటలకు స్వదేశానికి బయల్దేరి రానున్నారు. 23వ తేదీ ఉదయం 8.25 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ చేరుకోనున్నారు.

# సొంత ప్యాలెస్‌లకు వేల కోట్లు.. ప్రజా రాజధానికి సున్నాలా?

● నాడు అసెంబ్లీలో జై.. అధికారం రాగానే నై.. ఇది కదా అసలైన వంచన! ● పీపీపీ విధానంలో వచ్చే సంస్థలను మేం వస్తే అరెస్ట్ చేస్తాం అని బెదిరించడం జుగుప్సాకరం ● కులాల మధ్య చిచ్చు.. ప్రాంతాల మధ్య విషం.. ఇదే జగన్ రెడ్డి నీచ రాజకీయం! ● 11 సీట్లకు పడిపోయినా ఇంకా మీ తాచుపాము బుద్ధి మారకపోవడం దౌర్భాగ్యం ● సమాచార శాఖ, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజా రాజధాని అమరావతితోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సమాచార శాఖ, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిగారు స్పష్టం చేశారు . శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. హెల్దీ హ్యాపీ వెల్తీ స్టేట్ అనే నినాదంతో ముందుకెళ్తున్న కూటమి ప్రభుత్వ పాలనలో గత మూడు రోజులుగా రాష్ట్రమంతా సంక్రాంతి సంబరాలు ఆనందంగా జరుపుకోవడం నిజంగా హర్షణీయం. గ్రామగ్రామాన ప్రజల్లో కనిపించిన సంతోషం, భవిష్యత్తుపై ఉన్న ఆశలు ఈ ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది, యువతకు ఉపాధిఉద్యోగ అవకాశాలు వస్తాయి, ఆంధ్రప్రదేశ్ దేశంలో నెంబర్ వన్ స్థాయికి చేరుతుంది అనే ప్రజల నమ్మకమే కూటమి ప్రభుత్వానికి బలం.అయితే ఈ ఆశాజనక వాతావరణాన్ని భగ్నం చేయడమే అలవాటుగా మార్చుకున్న వైసీపీ రాష్ట్ర అభివృద్ధిపై, పెట్టుబడులపై విషం చిమ్ముతోంది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని గౌరవించే ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా బెదిరింపులు, భయభ్రాంతులు సృష్టిస్తోంది. ఒక రాష్ట్రానికి మంచి రాజధాని ఎంత అవసరమో, ఆ రాజధానిపై ప్రజల్లో నమ్మకం కలిగించడం కూడా అంతే అవసరం. గ్రామాల నుంచి ఎన్ని వేల మంది వచ్చినా ఉపాధి దొరికేలా రాజధాని ఉండాలి అనే ఆలోచనతోనే అమరావతి రూపకల్పన జరిగింది. దురదృష్టవశాత్తూ 201924 మధ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర ప్రజల కలలన్నీ విధ్వంసమయ్యాయి. ఐదేళ్లు రాష్ట్రానికి రాజధాని లేకుండా ప్రజలు బాధపడాల్సిన పరిస్థితి వచ్చింది. 2014 ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి హైదరాబాద్‌ను మించిన నగరాన్ని నిర్మిస్తానని చెప్పారు. కానీ విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మించే హక్కు ఉన్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమరావతిని ప్రతిపాదించగా, అదే అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డి మనస్ఫూర్తిగా మద్దతిచ్చారు. అలాంటి వ్యక్తి తర్వాత అమరావతిని ఎలా విధ్వంసం చేశారో రాష్ట్ర ప్రజలు మరవలేరు. 2014లో రాజధాని లేని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని నమ్మి 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సుమారు 33 వేల ఎకరాల భూమిని త్యాగం చేశారు. ప్రభుత్వ భూములు కలిపి దాదాపు 50 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి రాజధాని నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు అందరూ నివసించేలా సమగ్ర నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుంది. అయితే రాజధాని నడిబొడ్డులో ఉండాలి, కనీసం 30 వేల ఎకరాలు కావాలి అని చెప్పిన జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల సమయంలో అమరావతే రాజధాని, తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్నా అనుమానం అవసరం లేదని నమ్మబలికారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత తుగ్లక్ పాలనను గుర్తు చేసేలా మూడు రాజధానుల వాదన తెరపైకి తెచ్చి విధ్వంసం సృష్టించారు. ఐదేళ్లలో ఒక్క రాజధానికైనా స్పష్టమైన ప్రణాళిక లేదా కార్యాచరణ చూపలేకపోయారు. అమరావతిని ఎడారితో పోల్చడం, స్మశానం లా ఉందని అనడం, అంతేకాక భూములు ఇచ్చిన రైతులను అవమానించడం చేశారు. ఐదేళ్లు నిరసనలు చేసిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యాలు చేయించారు. ఇన్సైడర్ ట్రేడింగ్ అంటూ అసెంబ్లీలో మాటల యుద్ధం చేసి చేతకానితనాన్ని కప్పిపుచ్చుకున్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టుల నుంచి చివాట్లు పడినా కూడా సిగ్గుపడలేదు. రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేస్తే అడ్డంకులు సృష్టించారు. చివరకు 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురై కేవలం 11 సీట్లకే పరిమితమయ్యారు.ఎన్నికల తర్వాత కూడా మాటలు మారుస్తూనే ఉన్నారు. ఒకప్పుడు 30 వేల ఎకరాలు కావాలన్నవాళ్లు, ఇప్పుడు 500 ఎకరాలు చాలని అంటున్నారు. తమ వ్యక్తిగత అవసరాలకు వందల ఎకరాలు, వేల చదరపు అడుగుల భవనాలు కట్టుకున్నవాళ్లు ఐదు కోట్ల ప్రజలకు రాజధాని అవసరమా అని ప్రశ్నించడం ఎంత దుర్మార్గం. రాజధానిపై ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం, అమరావతిని ఒక ప్రాంతానికే చెందిన నగరంగా చిత్రీకరించడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. చంద్రబాబు నాయుడు సైబరాబాద్ ఆలోచన చేసినప్పుడు కూడా ఇలాంటి విమర్శలే వచ్చాయి. కానీ ఈరోజు అక్కడ భూముల విలువలు ఏ స్థాయిలో ఉన్నాయో అందరికీ తెలుసు. అమరావతిలో కూడా అభివృద్ధి పూర్తి స్థాయికి రాకముందే భూములు కోట్లలో పలుకుతున్నాయి. భవిష్యత్తులో క్వాంటం వ్యాలీ, అంతర్జాతీయ విద్యా సంస్థలు, బ్యాంకింగ్ స్ట్రీట్, ఐటీ హబ్‌లు వస్తే రాష్ట్రానికి లక్షల కోట్ల ఆస్తి సంపద ఏర్పడుతుంది. అదే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిలో పనులు మళ్లీ ఊపందుకున్నాయి. వేల కోట్లతో లేఅవుట్ల అభివృద్ధి, రహదారులు, సెక్రటేరియట్, అసెంబ్లీ, మంత్రుల క్వార్టర్స్, ఐఏఎస్ నివాసాలు, ఫ్లడ్ మిటిగేషన్ పనులు, ప్రపంచ బ్యాంక్‌ఏడీబీ నిధులతో మౌలిక సదుపాయాలు ప్రారంభమయ్యాయి. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ కవర్‌తో ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటోంది. అంతేకాదు, విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాల్లో టీసీఎస్, రిలయన్స్ వంటి సంస్థల పెట్టుబడులు వచ్చాయి. కూటమి ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి. రాజధాని ఎంత పెద్దగా ఉండాలి అనేది ఒక వ్యక్తి ఇష్టానుసారం కాదు; ప్రజల ఆకాంక్షలు, భవిష్యత్తు అవసరాల ఆధారంగా నిర్ణయించబడుతుంది. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విధ్వంసకర రాజకీయాలను మానుకోవాలి. అసెంబ్లీకి వచ్చి ప్రశ్నించాలంటే ధైర్యం ఉండాలి. బయట కూర్చొని విషప్రచారం చేయడం ప్రజలకు హాని చేయడం మానుకోవాలి. చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తోంది. ఈ నిజాన్ని ప్రజలు గుర్తించాలి, విధ్వంస రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి పార్థసారథి తెలిపారు.


# కక్ష సాధింపులకు కూటమి ప్రభుత్వం విరుద్ధం

● పల్నాడు ఘటన రాజకీయంగా మలచే ప్రయత్నం దురదృష్టకరం ● వ్యక్తిగత గొడవకు కుల, రాజకీయ రంగు పులిమే యత్నం ● బీసీలు, బలహీన వర్గాలపై వైసీపీ అఘాయిత్యాలు ప్రజలకు గుర్తున్నాయి ● ప్రజల శాంతి భద్రతలకు చంద్రబాబు నాయుడే భరోసా ● ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హత్య రాజకీయాలు, కక్ష సాధింపులకు కూటమి ప్రభుత్వం విరుద్ధమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న ఒక వ్యక్తిగత ఘటనను రాజకీయ రంగు పులిమి రాష్ట్రంలో ఉద్రిక్తతలు సృష్టించాలనే దురుద్దేశంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేసింది. ఎన్‌టీఆర్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల్లో కుట్రదారులపై కఠిన చర్యలు తీసుకున్న ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. అయితే వ్యక్తిగత కక్షల్ని రాజకీయంగా మలచి విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు దురదృష్టకరం" అని అన్నారు. పల్నాడులో జరిగిన ఘటన పూర్తిగా వ్యక్తిగత గొడవేనని, దానిని ఆసరాగా చేసుకుని కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. వైసీపీ పాలనలో పల్నాడు ప్రాంతంలో గ్రామాలపై దాడులు, మహిళలపై అఘాయిత్యాలు, ప్రజలను గ్రామాల నుంచి తరిమివేసిన ఘటనలు ప్రజలకు ఇంకా గుర్తున్నాయని చెప్పారు. "ఆ రోజుల్లో జరిగిన దౌర్జన్యాలను ప్రజలు మర్చిపోయారని వైఎస్సార్ పార్టీ అనుకుంటే అది భ్రమే" అని వ్యాఖ్యానించారు. జగన్‌మోహన్ రెడ్డి హయాంలో రాజకీయ హింసకు పాల్పడిన పలువురు నేతల ఉదాహరణలను మంత్రి గుర్తు చేశారు. "డ్రైవర్ హత్య ఘటనలోనూ, డాక్టర్ సుధాకర్ వ్యవహారంలోనూ న్యాయం జరగలేదు. ఇవన్నీ నడిరోడ్డుపై జరిగిన దుర్మార్గాలు. అలాంటి సంస్కృతినే ఇప్పుడు మళ్లీ ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తున్నారు" అని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో రాజీపడదని స్పష్టం చేశారు. "ఎవరు ఎంతటి వారైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. కుట్రలు చేసేవాళ్లే చివరకు ఇరుక్కుంటారు. ఇది ఇటీవల వెలుగులోకి వచ్చిన మద్యంస్కామ్‌లో కూడా స్పష్టమైంది" అని అన్నారు. మద్యం విధానంపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని పేర్కొంటూ, గత ప్రభుత్వంలో ఏఆర్టీ పేరిట ప్రజలపై భారం మోపారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానంతో నాణ్యమైన మద్యం పక్క రాష్ట్రాల ధరలకు సమానంగా, కొన్ని సందర్భాల్లో తక్కువ ధరలకు అందుబాటులో ఉందని చెప్పారు. మైక్రో బ్రూవరీల అనుమతులు కూడా పూర్తిగా పారదర్శకంగా, టూరిజం అభివృద్ధి అవసరాల దృష్ట్యానే ఇస్తున్నామని వివరించారు. అంబేద్కర్ విగ్రహాలపై దాడులు, తిరుపతి ఘటనలు, తప్పుడు వీడియోలు, సోషల్ మీడియా ప్రచారాలన్నీ ఉద్దేశపూర్వక కుట్రలేనని మంత్రి ఆరోపించారు. "రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా అసాంఘిక శక్తులపై నిఘా పెట్టాం. రౌడీషీటర్లు, కుట్రదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. "ప్రజల విశ్వాసంతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం శాంతి, భద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉంది. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజలు వాటిని నమ్మే పరిస్థితి లేదు. హింసా రాజకీయాలకు ఆంధ్రప్రదేశ్‌లో స్థానం లేదు" అని అన్నారు.

# పబ్లిసిటీ వద్దంటున్న మంత్రి నారా లోకేష్



అమరావతి: ఏపీ రాజకీయాల్లో తన మార్క్ చూపిస్తూ ముందుకు వెళ్తున్న మంత్రి నారా లోకేశ్.. విమర్శలు లెక్కచేయకుండా సాగుతున్నారు. ఎవరు ఏమైనా అనుకోని పెద్దగా పట్టించుకోనంటూ కొట్టిపారేస్తున్నారు. తనకు ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజల సుఖశాంతులే తనకు ముఖ్యమని, నమ్మి గెలిపించిన వారికి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని అంటున్నారు. అప్పుడే వారిని మరోసారి ఓట్లు అడిగేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నట్టు తెలుస్తున్నది. ఎందుకంటే ఇటీవలి కాలంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంటే మంత్రి లోకేశ్ మీదే వైసీపీ నేతలు పెద్దఎత్తున విమర్శలు చేస్తున్నట్టు సమాచారం.

**విమర్శలు లైట్ :** రాజకీయాల్లో మంచి చేసినా చెడు చేసినా విమర్శలు మాత్రం కామన్. అభివృద్ధి పేరిట ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు కొందరికి నచ్చుతాయి. మరికొందరికి నచ్చవు. అయితే, నచ్చని వారు మనవారైనా, పగవారైనా అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని మంత్రి నారాలోకేశ్ తన సన్నిహితుల వద్ద అన్నట్టు తెలుస్తున్నది. అధికారులతోనూ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు సమాచారం. ప్రస్తుతం ఆయన ఐటీ, విద్యాశాఖ మంత్రిగా కొనసాగు తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న కంపెనీలు రాయితీలను ఆశిస్తున్నాయని, లేదంటే పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయే ప్రమాదం ఉన్నందునే కూటమి సర్కార్ వారికి రాయితీలు ఇచ్చి.. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించింది. అలా చేస్తేనే ఇక్కడి యువతకు ఉద్యోగాలు వస్తాయని కుండబద్దలు కొట్టింది. అయినప్పటికీ ప్రభుత్వ నిర్ణయం వెనుక ఉన్న మంచిని కూడా ప్రతిపక్ష పార్టీ మాత్రం చెడునే చూపిస్తూ విమర్శలు చేస్తూ వస్తున్నది.

**పబ్లిసిటీ అక్కర్లేదు :** ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు ఎప్పుడైనా విమర్శలను పెద్దగా తీసుకోలేరు. కానీ క్రెడిట్ వస్తే తప్పకుండా ఆ ఘనత మాదే అని అంటారు. పబ్లిసిటీ మాత్రం ఓ రేంజులో చేసుకుంటారు.నియోజకవర్గంలో ఏదైనా చిన్న రోడ్డు వేయించినా, నల్లా కనెక్షన్లు ఇప్పించినా.. డ్రైనేజీ సౌకర్యం కల్పించినా మరల ఎన్నికలు వచ్చేంత వరకు పబ్లిసిటీ మాత్రం ఓ రేంజులో ఉంటుంది.కానీ, మంత్రి నారాలోకేశ్ మాత్రం అటు విమర్శలు.. ఇటు పబ్లిసిటీకి దూరంగా ఉంటున్నారు. తాను చేయాలనుకున్నది సైలెంట్‌గా చేసుకుంటూ వెళ్తున్నారు. మంగళగిరికి పరిశ్రమలు తీసుకురావడంతో పాటు స్థానికంగా అభివృద్ధిని చేసుకుంటూ వెళ్లిపోతున్నారు. ఇక ఇదే సమయంలో వైసీపీ విమర్శలకు చెక్ పెట్టేలా చేసిన పనిని చెప్పుకుందామని.. పబ్లిసిటీ చేద్దామని కూటమి నేతలు చెబుతున్నా అవసరం లేదని ఆయన చెబుతున్నట్టు తెలిసింది.

# తెలుగు గడ్డపై పచ్చని విప్లవం



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పటంలో ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. తెలుగువారి ఆత్మగౌరవం, పట్టుదల కలిస్తే చరిత్ర ఎలా ఉంటుందో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి చేసి చూపించారు. సంక్రాంతి సంబరాల వేళ పురిటిగడ్డకు వచ్చిన లక్షలాది మంది సాక్షిగా.. మన బిడ్డల భవిష్యత్తును బంగారుమయం చేసేలా కాకినాడలో గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, గ్రీన్ కో అధినేతలు అనిల్ చలమలశెట్టి, మహేష్ కొల్లి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

**గుండె గర్వంతో ఉప్పొంగేలా..**

చరిత్ర తిరగరాయడం తెలుగువారికే సాధ్యం అని సీఎం చంద్రబాబు అన్న మాటలు అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాయి. ఒక్క ఏడాది క్రితం కాగితాల మీద ఉన్న ప్రాజెక్ట్, నేడు నేల మీదకు వచ్చి పనులు మొదలవ్వడం చూస్తుంటే చంద్రబాబు మార్కు స్పీడ్ ఏంటో అర్థమవుతోంది. 495 ఎకరాల్లో, 2 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ ద్వారా ఏటా 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల అమోనియా ఉత్పత్తి కానుంది.

**సామాన్యుడికి ఈ ప్రాజెక్ట్ ఇచ్చే వరాలు:**

కరెంటు ధరల కోత: విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని రూ.1.19 మేర తగ్గించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. అంటే ప్రతి సామాన్య గృహస్థుడిపై భారం తగ్గనుంది. కొలువుల జాతర: గ్రీన్ ఎనర్జీ రంగంలో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. మన బిడ్డలు ఉద్యోగాల కోసం పరాయి రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఏపీనే హబ్‌గా మారుతోంది.

ఆరోగ్యకరమైన గాలి: పెట్రోల్, డీజిల్ వంటి కాలుష్య కారకాలకు బదులుగా గ్రీన్ ఎనర్జీ రావడంతో పర్యావరణం శుభ్రపడుతుంది.

**కాకినాడ నుంచి జర్మనీకి.. గల్లీ నుంచి గ్లోబల్ దాకా!**

ఒకప్పుడు కేవలం రేవు పట్టణంగా తెలిసిన కాకినాడ, ఇకపై ప్రపంచానికి ఇంధనాన్ని అందించే కేంద్రంగా మారబోతోంది. మన దగ్గర తయారయ్యే గ్రీన్ అమోనియా జర్మనీ వంటి అగ్రరాజ్యాలకు ఎగుమతి కానుంది. అంటే ప్రపంచ మ్యాప్‌లో మన ఊరి పేరు మారుమ్రోగబోతోంది.

**ముఖ్యమంత్రి మాటల్లో భవిష్యత్తు**

ప్రధాని మోదీ లక్ష్యాలకు తోడుగా.. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే క్లీన్ ఎనర్జీ రాజధానిగా మారుస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్.. ఇలా టెక్నాలజీ రంగంలో మనం ప్రపంచంతో పోటీ పడబోతున్నాం. పెట్టుబడులు వస్తే సంపద పెరుగుతుంది, సంపద పెరిగితేనే పేదల సంక్షేమం సాధ్యమవుతుంది. రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు గర్వంగా తెలియపరిచారు.

# ఏపీ నవశకం పెట్టుబడిదారుల 'భరోసా'




ఉమ్మడి గోదావరి జిల్లాలో సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌ను కాలుష్య రహిత ఇంధన హబ్‌గా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక అడుగు వేసింది. కాకినాడలో ఏఎం గ్రీన్ సంస్థ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వ వేధింపులను ఎండగడుతూ, పెట్టుబడిదారులకు పూర్తి భరోసా ఇచ్చారు. రూ.15,600 కోట్ల పెట్టుబడితో ప్రారంభమవుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 వేల మందికి పైగా యువతకు ఉపాధి లభించనుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా సరికొత్త క్లీన్ ఎనర్జీ పాలసీని అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ గడ్డపై ఇక బెదిరింపులకు తావులేదు... పారిశ్రామికవేత్తలకు పట్టిన గ్రహణం వీడింది. పెట్టుబడిదారులకు మేం అండగా ఉంటాం, వారి గౌరవాన్ని కాపాడతాం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గర్జించారు. శనివారం కాకినాడ వాకలపూడిలో ఏఎం గ్రీన్ సంస్థ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక గ్రీన్ అమ్మోనియా – గ్రీన్ హైడ్రోజన్ కాంప్లెక్స్ శంకుస్థాపన వేడుకలో ఆయన పాల్గొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలిసి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన ఆయన, ఏపీని దేశంలోనే క్లీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని భరోసా ఇచ్చారు.

**గత పాలకుల వేధింపులకు చరమగీతం**

సమావేశంలో పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గత పాలకులు విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసి, పారిశ్రామికవేత్తలను కోర్టుల చుట్టూ తిప్పి, కియా వంటి సంస్థలను సైతం బెదిరించి రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టారు. కానీ, మా కూటమి ప్రభుత్వంలో ప్రతి అడుగు పారదర్శకంగా ఉంటుంది. ప్రభుత్వాలు మారినా పాలనా విధానాల్లో స్థిరత్వం ఉండాలన్నదే మా లక్ష్యం. పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపడమే మా ప్రాధాన్యత, అని ఆయన స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందుకు ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ–2024 ఒక బలమైన పునాది అని ఆయన అభివర్ణించారు.

**పర్యావరణ పరిరక్షణ – ఉపాధి వేదిక :** ఈ ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు, వేలాది మంది యువత కలల సాకారం అని ఆయన పేర్కొన్నారు. భూతాపం వల్ల ఉప్పాడలో సముద్రం ముందుకు వస్తోందని, దాన్ని అడ్డుకోవాలంటే కర్బన ఉద్గారాలను తగ్గించే ఇలాంటి గ్రీన్ ప్రాజెక్టులు అత్యవసరమని ఆయన వివరించారు. భారతదేశం నుంచి ఐరోపా దేశాలకు మొట్టమొదటిసారిగా గ్రీన్ అమ్మోనియా ఎగుమతి కాబోతుండటం విశేషమని, జర్మనీకి చెందిన యూనిపర్ సంస్థతో ఏఎం గ్రీన్ కుదుర్చుకున్న ఒప్పందం దేశ కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఒక చారిత్రక మైలురాయి అని పవన్ కళ్యాణ్ కొనియాడారు.

**ప్రాజెక్టు ముఖ్యాంశాలు: అభివృద్ధికి నూతన చిరునామా**

కాకినాడలో 495 ఎకరాల భారీ విస్తీర్ణంలో రూ.15,600 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్న ఈ సంస్థలో, భవిష్యత్తులో సుమారు 8 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పాదక ఇంధన పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. 2027 చివరి నాటికి తొలి దశ కమిషనింగ్ పూర్తి కావాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఈ ప్రాజెక్టు ద్వారా నిర్మాణ దశలో 8,000 మందికి, కార్యకలాపాల దశలో 1,500 మందికి ప్రత్యక్షంగానూ, వేలాది మందికి పరోక్షంగానూ దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నీటిని ఎలక్ట్రాలిసిస్ చేయడం ద్వారా గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేస్తూ, వాతావరణంలోని కర్బన ఉద్గారాలను తగ్గించడంలో ఈ ప్లాంట్ ప్రపంచానికే ఆదర్శంగా నిలవబోతోంది. బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలం. ఏఎం గ్రీన్ వ్యవస్థాపకులు చలమలశెట్టి అనిల్ గారు అదే నిరూపించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడమే కాదు, రాష్ట్రాన్ని విద్యుత్ సంక్షోభం నుంచి కాపాడటమే మా కూటమి ప్రభుత్వ సంకల్పం" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ చారిత్రక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ , గ్రీన్ కో వ్యవస్థాపకులు చలమలశెట్టి అనిల్, మహేష్ పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కాకినాడ జిల్లా ఉన్నతాధికారులు మరియు ఏఎం గ్రీన్ సంస్థ ప్రతినిధులు ఈ వేడుకలో భాగస్వాములయ్యారు.

# బిజినెస్

## భారతీయ సంస్థలు ఏఐలో పెట్టుబడి పెంచుతూ ఆశావహం




భారతీయ కంపెనీలు 2026లో వారి ఏఐ పెట్టుబడులను రెండు రెట్లు పెంచాలని ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. 88% భారతీయ నాయకులు ఏఐ ద్వారా పాజిటివ్ ఆర్ఓఐ లభిస్తుందని ఆశిస్తున్నారు, ఇది గ్లోబల్ సగటు 82% కంటే ఎక్కువ. 97% కంపెనీలు వచ్చే 12 నెలల్లో ఫలితాలు లేకపోయినా ఏఐలో పెట్టుబడులు కొనసాగిస్తామని పేర్కొన్నాయి.

ఇది ప్రపంచంలో అత్యధిక స్థాయిలలో ఒకటి. అయితే, ఏఐ నిర్ణయాల మేనేజ్మెంట్ ఎక్కువగా టెక్నాలజీ ఆధారంగా ఉండగా, కేవలం 55% సీఈఓలు మాత్రమే ఏఐ ఎజెండాలను నడిపిస్తారు, ఇది గ్లోబల్ సగటు 72% కంటే తక్కువ.

ఏఐకి సంబంధించిన నైపుణ్యాలను పెంచడం అత్యవసరం, ఎందుకంటే భారతీయ కార్మిక శక్తిలో కేవలం 36% మందికి ఏఐ నైపుణ్యం ఉంది, ఇది 44% గ్లోబల్ సగటుతో పోలిస్తే తక్కువ. సీఈఓలు తమ సంస్థల ఏఐ నిర్ణయాల్లో ప్రధాన పాత్రధారులుగా మారుతూ, వారానికి 8 గంటలకిపైగా ఏఐ అప్స్కిల్లింగ్లో సమయాన్ని కేటాయిస్తున్నారు. ఏఐలో పెట్టుబడులు పెంచడం, ఉద్యోగుల నైపుణ్యాలను పెంపొందించడం, ఏఐ ఏజెంట్స్ ద్వారా కొలవగల ఆర్ఓఐ సాధించడం ప్రధాన లక్ష్యంగా ఉంది.

ఏఐలో పెట్టుబడులను రెండు రెట్లు పెంచే సంస్థలు తమ బడ్జెట్లను విస్తరించాయి, సీఈఓలు 30% పైగా ఏఐ పెట్టుబడులను ఏజెంటిక్ ఏఐలో కేటాయిస్తున్నారు. ప్రగతిశీల సీఈఓలు తమ సంస్థల్లో శ్రామిక శక్తి ని ఏఐలో అప్స్కిల్ చేయడంలో ఎక్కువ పెట్టుబడులు పెడతారు.

ఇది ఆచరణవాదులు మరియు అనుచరులు తో పోలిస్తే రెండింతలు ఎక్కువ. ఏఐ ఏజెంట్ల ద్వారా ఎండ్-టు-ఎండ్ ప్రాసెస్లను అమలు చేయడం ట్రైల్బ్లేజర్స్ సీఈఓలకు ప్రాధాన్యం, ఫలితంగా కొలవగల ఆర్ఓఐ సాధించడానికి అవకాశం ఎక్కువ.

వృత్తి రంగాలన్నింటినీ 2026లో ఏఐలో పెట్టుబడులు పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించాయి. ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్లు 2.0% రెవెన్యూ ఏఐలో పెట్టుబడి చేస్తాయి, టెక్ కంపెనీలు 2.1% కేటాయించాయి.

సీఈఓలు ఏఐను తమ ప్రధాన ప్రాధాన్యతగా పెట్టడం, సంస్థవ్యాప్త ఏఐ అక్షరాస్యత పెంపొందించడం, శ్రామిక శక్తి ను అప్స్కిల్ చేయడం, కొలవగల ఆర్ఓఐ కోసం కృషి చేయడం అత్యంత అవసరం. భారతీయ సీఈఓలు మరియు చైనాలోని సీఈఓలు ఏఐ ఆర్ఓఐలో ఎక్కువ విశ్వాసంతో ఉంటారు, ఇది దేశీయ ఏఐ దత్తత ను మరింత వేగవంతం చేస్తుంది.

## భారత ప్రజలు వ్యాపారాల ప్రభావంపై ఉన్న ఆశలు

భారత ప్రజలు వ్యాపారాలు మరియు ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎక్కువగా ఆశిస్తున్నారు. ఈ పరిశోధనలో 89% మంది వ్యాపారాలు సమాజానికి సానుకూల ప్రభావం చూపాలని భావిస్తున్నారని, ఇది ప్రపంచ సగటున 80% కంటే ఎక్కువ అని చూపిస్తుంది. ప్రజలు తమ దేశం మంచి దిశలో ముందుకు వెళ్తుందని కూడా అధికంగా నమ్ముతున్నారు, ఇది 81% భారతులు అంచనా వేసినట్లు, ప్రపంచ సగటు 48% మాత్రమే.

ప్రజలు వ్యాపారాల నిజమైన పనితీరును అంచనా వేస్తున్నారు, కానీ వ్యూహాత్మకంగా అర్థం చేసుకున్నా, పారదర్శకతలో కొంత లోటు ఉంది. 89% మంది వ్యాపారాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరుతున్నా, 78% మంది మాత్రమే వీటి సానుకూల పనితీరు కనిపిస్తుందని అనుకుంటున్నారు. భారతీయులు సమాజానికి వ్యాపారాలు, వనరులు మరియు స్థానిక ఉద్యోగాల ద్వారా కనిపించేది కరెక్టా కొంత విశ్వాసం కలిగారు. వాతావరణ, సామాజిక మరియు పరిపాలన సమస్యల్లో వ్యాపారాలు స్పష్టమైన దృక్పథం చూపాలని భారత ప్రజలు కోరుతున్నారు. 85% మంది పర్యావరణ సమస్యలపై వ్యాపారాలు మాట్లాడాలని భావిస్తున్నారు, కానీ ఖర్చులు మరియు ఉద్యోగుల జీతాలపై ప్రభావం ఉన్నప్పుడు ప్రజల ప్రాధాన్యతలు కొంత తగ్గుతాయి. స్థానికీకరణకు కూడా ఎక్కువ ప్రాధాన్యత, వ్యాపారాలు స్థానికంగా ఉత్పత్తి చేయడం, ఉద్యోగాలను సృష్టించడం మరియు వనరులను స్థానికంగా పొందడం అనేది సానుకూలంగా భావిస్తున్నారు.

SECNewgate
Insight. Communications. Advocacy.

సారాంశంగా, భారతీయులు ఇఎస్జి సమస్యలపై ఎక్కువ అవగాహన, ఉత్సాహం మరియు ఆశలు చూపుతున్నారు. వ్యాపారాల నైపుణ్యం, సామాజిక బాధ్యత, పర్యావరణ చర్యలు మరియు స్థానిక సంఘాలకు చేయవలసిన సానుకూల ప్రభావం చాలా ముఖ్యమని భావిస్తున్నారు. వ్యూహాత్మకంగా సమర్థంగా వ్యవహరించని సంస్థలకు ప్రజల అంచనాలు మించిపోతున్నాయి, కానీ విశ్వసనీయంగా కనిపించే డెలివరీ చూపిన సంస్థలకు అధిక అవకాశాలు ఉన్నాయి.

## సౌత్ ఇండియన్ బ్యాంక్ రికార్డ్ లాభం

SOUTH INDIAN Bank
EXPERIENCE NEXT-GEN BANKING

మూడవ త్రైమాసికంలో సౌత్ ఇండియన్ బ్యాంక్ తన చరిత్రలో అత్యధిక నికర లాభం రూ. 374 కోట్లను సాధించింది. గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ. 342 కోట్ల లాభం సాధించగా, ఈ ఏడాదిలో 9% వృద్ధి కనిపించింది. తొమ్మిది నెలల ఫలితాలలోనూ బ్యాంక్ లాభం 9% పెరిగి రూ. 1048 కోట్లకు చేరింది. ఆపరేటింగ్ ప్రాఫిట్ మరియు ఇతర ఆదాయం కూడా ప్రతీ సంవత్సరం పెరుగుతూ, బ్యాంక్ స్థిరమైన ఆర్థిక ప్రదర్శనను చూపింది.

నికర లాభం పెరుగుదలతో పాటు, బ్యాంక్ ఆస్తుల నాణ్యతను మెరుగుపరిచింది. స్థూల ఎన్పీఏ 4.30% నుంచి 2.67%కి, నికర ఎన్పీఏ1.25% నుంచి 0.45%కి తగ్గింది. రిజర్వ్ ప్రావిజన్ రేషియో 71.73% నుంచి 83.5%కి పెరిగింది.

రాబడి 1%కి పైగా ఉంది మరియు అప్పుల తొలగింపు రేటు కూడా తగ్గింది. ఈ స్థిరమైన ఆస్తి నిర్వహణకు ధన్యవాదాలు.

డిపాజిట్లలోనూ గణనీయమైన పెరుగుదల ఉంది. రిటైల్ డిపాజిట్లు 13% పెరిగి రూ. 1,15,563 కోట్లకు చేరాయి. నాన్-రెసిడెంట్ ఇండియన్ డిపాజిట్లు 9% పెరిగాయి. కాసా విభాగంలో 15% వృద్ధి, ప్రస్తుత మరియు ఆదాయ ఖాతాలలో ప్రత్యేకంగా 20% మరియు 14% వృద్ధి నమోదు అయింది. ఇది బ్యాంక్ యొక్క స్థిరమైన వాణిజ్య సామర్థ్యాన్ని మరియు నిలకడైన డిపాజిట్ బేస్ను సూచిస్తుంది.

అడ్వాన్స్లలోనూ మంచి వృద్ధి కనిపించింది. స్థూల అడ్వాన్సు 11% పెరిగి రూ. 96,764 కోట్లకు చేరాయి. కార్పొరేట్, బిజినెస్, గోల్డ్ మరియు వాహన రుణాలు అన్ని విభాగాల్లో వృద్ధి నమోదయ్యాయి. బ్యాంక్ తక్కువ రిస్క్ ప్రొఫైల్తో కొత్త రుణాలు జమచేసింది, దీని ద్వారా ప్రగతిశీల మరియు స్థిరమైన వృద్ధిని నిర్ధారిస్తోంది. క్యాపిటల్ అడిక్వసీ రేషియో 17.84%గా ఉండడం, భవిష్యత్తులో వ్యాపార విస్తరణకు బ్యాంక్ సిద్ధంగా ఉందని చూపిస్తుంది.

బ్యాంక్ నిర్వహణను అధ్వానించునందుకు మేనేజ్మెంట్ స్ట్రాటజీ కీలకపాత్ర పోషించింది. ముఖ్యంగా రుణాల నాణ్యతను ప్రాధాన్యతగా ఉంచి, కొత్త అడ్వాన్సును తక్కువ రిస్క్ ఉన్న ఖాతాదారుల నుండి తీసుకోవడం ద్వారా లాభాలను స్థిరపరచింది. కార్పొరేట్,ఎంఎస్ఎంఈ, హౌసింగ్, ఆటో మరియు గోల్డ్ రుణ విభాగాల్లో అన్ని విభాగాల్లోనే వృద్ధి సాధించడం బ్యాంక్ వ్యూహాత్మక ప్రణాళికలోని విజయాన్ని నిరూపిస్తోంది.

ప్రాఫిట్ మేనేజ్మెంట్ కృషిలో బ్యాంక్ ముఖ్యంగా ఆపరేటింగ్ వ్యయాలను సమర్థవంతంగా నియంత్రించింది. మొత్తం ఆదాయంలో 7.44% పెరుగుదల జరిగినప్పుడు, ఆపరేటింగ్ ఖర్చులు కేవలం 3.61% మాత్రమే పెరిగాయి.

ఈ విధంగా బ్యాంక్ ప్రాక్టికల్ ఆపరేటింగ్ లెవరేజ్ను కొనసాగించింది, ఇది భవిష్యత్తులో లాభదాయకత మరియు వృద్ధికి మద్దతు ఇస్తుంది. అంతేకాక, సౌత్ ఇండియన్ బ్యాంక్ డిజిటల్ టెక్నాలజీలను వినియోగంలో ముందంజనుంది. 948 శాఖలు, 1143 ఏటీఎంలు, 126 సిఆర్ఎంలు మరియు ఉప్పర్ స్థాయి సర్వీసులు అందించడంతో, ఖాతాదారులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన సేవలను అందిస్తుంది.

అలాగే, దుబాయ్లో ప్రతినిధి కార్యాలయం ద్వారా అంతర్జాతీయ మార్కెట్లో బ్యాంక్ ప్రాముఖ్యతను పెంచింది. ఇది ఖాతాదారుల విశ్వసనీయత మరియు బ్రాండ్ విలువను మరింత బలోపేతం చేస్తుంది.

## హెచ్ఎల్టెక్ ఫిజికల్ ఏఐ నూతన సాంకేతికత ప్రదర్శిస్తుంది




హెచ్ఎల్టెక్ ప్రపంచ ఆర్థిక వేదిక 2026లో డావాస్లో తన ఆధునిక సాంకేతికతలను ప్రదర్శిస్తుంది. కంపెనీ ప్రధాన పావిలియన్లో ఏఐ లౌంజ్ మరియు తెరవెనుక టీ-కాఫీ స్టేషన్ ఏర్పాటు చేయబడింది. ఈ వేదికలో ప్రభుత్వ, వ్యాపార, విద్య, పౌర సమాజ నాయకులు మరియు పరిశోధకులు సమావేశమై చర్చలు జరుపుతారు. హెచ్ఎల్టెక్ ప్రతినిధులు సీఈఓ సీ విజయకుమార్, సీటీఓ విజయ్ గుంటూర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారు.

ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణ ఫిజికల్ ఏఐ. లైవ్ డెమో, రియల్-వర్ల్డ్ ఉపయోగాలు మరియు ఏఐ ఆధారిత పరిశ్రమల పరిష్కారాలను చూపిస్తుంది. కినెటిక్ ఏఐ.క్యూ ఏ, కినెటిక్ ఏఐ.ఇన్స్పెక్ట్ వంటి రోబోటిక్ పరిష్కారాలు ఉత్పత్తి పరిశీలన, నాణ్యత నియంత్రణ మరియు లోపాల తగ్గింపులో సహాయపడతాయి. ఎడ్జ్ ఏఐ పరిష్కారాలు విజన్ఎక్స్.క్యూఏ మరియు విజన్ఎక్స్.హెచ్ఎస్ఈ ద్వారా పరిశ్రమల పనితీరు మెరుగుపరుస్తాయి. హెచ్ఎల్టెక్ ఏఐ ఫ్యాక్టరీ, రెడ్ టీమింగ్, ఇంటెలిజెంట్ రెగ్యులేటరీ మరియు సేఫ్టీ ప్లాట్ఫార్మ్లతో సమగ్ర ఏఐ పరిష్కారాలను ప్రదర్శిస్తుంది. ఏఐ ఫోర్స్ 2.0 ప్లాట్ఫార్మ్ ద్వారా ఏజెంటిక్ సామర్థ్యాలు, రిస్పాన్సిబుల్ ఏఐ ప్రాక్టీసులు ప్రధానంగా చూపబడతాయి. ఈ వేదికలో పరిశ్రమల, రిటైల్, ఫైనాన్స్ మరియు ప్రభుత్వ రంగాలకు సంబంధించిన భవిష్యత్తు నూతన ఏఐ పరిష్కారాలపై చర్చలు, ప్యానెల్లు మరియు రౌండ్టేబుల్ సమావేశాలు జరుగుతాయి.

ప్రధాన కార్యక్రమాలలో భారత దేశ అభివృద్ధి కథను గుర్తించే హెచ్సిఎల్టెక్ కాన్ఫ్లుయెన్స్, ఏఐ విజ్ఞానంతో విద్యా రంగాన్ని అభివృద్ధి చేసే చర్చలు, భవిష్యత్తు-సిద్ధమైన సంస్థల నిర్మాణంపై ఏఐ వినియోగం, పారదర్శకత, నైతిక ఏఐ ఉపయోగాల విలువలపై రౌండ్టేబుల్లు ఉన్నాయి. వీటివల్ల పరిశ్రమలలో ఏఐ వినియోగం, పరిశ్రమ ఆటోమేషన్, ఎడ్జ్ డేటా మేనేజ్మెంట్ మరియు ఏజెంటిక్ ఏఐ వ్యాప్తి తదితర అంశాలు ప్రదర్శించబడతాయి.

## రాలిస్ ఇండియా "ఐడియా2ఇంపాక్ట్ " వ్యవసాయ నూతన వేదిక

Idea2Impact™
Rallis Agri Innovation Ecosystem

రాలిస్ ఇండియా లిమిటెడ్, టాటా ఎంటర్ప్రైజ్, ఐడియా2ఇంపాక్ట్ అనే ఓపెన్ ఇన్నోవేషన్ వేదికను ప్రారంభించింది.

ఈ వేదిక రైతు-ముఖ్యమైన, సుస్థిర వ్యవసాయ పరిష్కారాలను వేగవంతం చేయడానికి రూపొందించబడింది. ఐడియా2ఇంపాక్ట్™ ద్వారా రైతులు, పరిశోధకులు, స్టార్టప్లు, విద్యాసంస్థలు మరియు చిన్న సంస్థలతో సంయుక్త పరిశోధనలు, ఆవిష్కరణలు జరగడం సులభమవుతుంది.

ఈ వేదిక ద్వారా రాలిస్ యొక్క శాస్త్రీయ నైపుణ్యం, ఆర్-డి వసతులు, పరీక్షా సామర్థ్యం మరియు దేశవ్యాప్తంగా మార్కెట్ పరిధిని వినియోగించి కొత్త ఆవిష్కరణలను వాణిజ్యీకరించవచ్చు. ఐడియా2ఇంపాక్ట్ పరిమాణపూర్వక, మైలురాయ్ ఆధారిత నిర్వహణ ఫ్రేమ్వర్క్తో నడుస్తుంది. దీనిలో గోప్యత, మూల్యాంకనం, అభివృద్ధి, లాభభాగస్వామ్యం వంటి అంశాలు స్పష్టంగా ఉంటాయి.

వేదిక ముఖ్యంగా విత్తనాలు, జీవరాసాయన పరిష్కారాలు, పంట సంరక్షణ, మట్టి ఆరోగ్యం, డిజిటల్ వ్యవసాయం, క్లోమేట్ మరియు నీటి సౌరక్షణ వంటి ప్రధాన విభాగాల్లో ఆవిష్కరణలకు దారితీస్తుంది.

ఐడియా2ఇంపాక్ట్ ద్వారా పరిశోధనలు ప్రయోగశాలలు, గ్రీన్హౌస్, బహుళ ప్రాంతీయ ఫీల్డ్ ట్రయల్స్, పైలట్ ప్రాజెక్టులు ద్వారా ధృవీకరించబడతాయి.

రాలిస్ ఈ వేదిక ద్వారా రైతులకు నిజమైన విలువ, సుస్థిర వ్యవసాయ పరిష్కారాలను అందించడానికి, నూతన సాంకేతికతలను వేగవంతం చేయడానికి మరియు దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నిర్మించడానికి ప్రయత్నిస్తుంది. ఐడియా2ఇంపాక్ట్™ ద్వారా ఇన్నోవేషన్ పై దృష్టి, పారదర్శకత, నైతికత మరియు భవిష్యత్తు వృద్ధి లక్ష్యాలు సాధ్యమవుతాయి.

## హనీవెల్ కొత్త పర్ఫార్మన్సం పరిష్కారం

Honeywell


హనీవెల్ కొత్త కనెక్ట్ చేయబడిన శ్రామిక శక్తి పరిష్కారం, పర్ఫార్మన్సంమార్గదర్శక పని కోసం, లాంచ్ చేసింది. ఈ సాంకేతికత వాయిస్-డ్రైవన్ మార్గదర్శక పని సొల్యూషన్స్ మరియు ఆధునిక విశ్లేషణలను కలిపి, రియల్-టైమ్ డేటా ద్వారా వర్క్ఫోర్స్ కార్యకలాపాలను సులభతరం చేస్తుంది. ఇది నిల్వ, రిటైల్ మరియు లాజిస్టిక్స్ కార్యకలాపాల్లో పనితీరును పెంపొందించి, నిర్ణయాల తీసుకోవడంలో సహాయపడుతుంది. మార్గదర్శక పని సొల్యూషన్స్ ద్వారా ఉద్యోగులు హ్యాండ్స్-ఫ్రీ హెడ్సెట్ ద్వారా పనులను పూర్తి చేయగలరు.

సరైన వస్తువులను ఎంచుకోవడం, ప్యాకింగ్ మరియు మయింటెనెన్స్ కార్యకలాపాల్లో తక్కువ తప్పిదాలతో పద్ధతిగా పనిచేయవచ్చు. 48 కంటే ఎక్కువ భాషల్లో వాయిస్ను గుర్తించి, శ్రేణి, డయలెక్ట్, ఉచ్చారణ భిన్నతలను కూడా సరిగ్గా అంర్థం చేసుకోగల సాంకేతికత ఉంది. పర్ఫార్మన్సం ద్వారా మేనేజర్లు ఉద్యోగుల డేటాను ఉపయోగించి మాన్యువల్ ప్రాసెస్లను డిజిటైజ్ చేసి, కార్యాలయ కర్తవ్యాలను సులభతరం చేయగలరు. రియల్-టైమ్ సమాచారం ద్వారా సమస్యలు వెంటనే పరిష్కరించబడతాయి, ఉద్యోగులు సరైన పనిని సరైన సమయంలో చేస్తారు, మరియు సామర్థ్యం, ఉత్పాదకత పెరుగుతుంది. ఇది ప్రతిరోజు పనితీరు పరిశీలన ద్వారా ఉద్యోగుల మానసిక స్థితిని మరియు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.

పర్ఫార్మన్సం వాడకం ద్వారా సంఘటనలపై వెంటనే స్పందించడం, వివిధ సైట్ల నుండి డేటా సేకరణ, పని సామర్థ్యాన్ని మెరుగుపరచడం వంటి అవకాశాలు ఉన్నాయి.


ఇది ఉద్యోగుల పనితీరును పర్యవేక్షించడం, పికింగ్ సామర్థ్యం, సమయం, ప్రయాణ దూరం వంటి డేటాను ట్రాక్ చేయడం, మరియు రియల్-టైమ్ సమస్యలను గుర్తించడం ద్వారా వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తుంది.

## డ్రీమ్ టెక్నాలజీతో గణతంత్ర దినోత్సవ స్పెషల్ ఆఫర్లు




అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ సందర్భంగా ప్రీమియం స్మార్ట్ హోమ్ అప్లయెన్సెస్ బ్రాండ్ డ్రీమ్ టెక్నాలజీ తన ఇంటెలిజెంట్ క్లీనింగ్ ఉ పర్సనల్ కేర్ ఉత్పత్తులపై 72% వరకు భారీ తగ్గింపులు అందిస్తోంది. ఈ ఆఫర్లు జనవరి 16 నుంచి 22, 2026 వరకు అమెజాన్ ఇండియాతో పాటు 20కిపైగా నగరాల్లోని ఎంపిక చేసిన క్రోమా స్టోర్లలో అందుబాటులో ఉంటాయి. రోబోటిక్ వ్యాక్యూమ్లు, కార్డ్లెస్ స్టిక్ వ్యాక్యూమ్లు, వెట్-అండ్-డ్రై క్లీనర్లు, గ్రూమింగ్ ఉత్పత్తులు అత్యంత ఆకర్షణీయమైన ధరల్లో వినియోగదారులకు లభించనున్నాయి. రోజువారీ గృహ పనులను సులభతరం చేసే స్మార్ట్ టెక్నాలజీతో జీవనశైలిని మెరుగుపరచడమే ఈ ఆఫర్ల లక్ష్యం. డ్రీమ్ టెక్నాలజీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మను శర్మ మాట్లాడుతూ, "కొత్త సంవత్సరంలో వినియోగదారులకు మా అధునాతన స్మార్ట్ లివింగ్ పరిష్కారాలను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నాం. విలువ, నాణ్యత, విశ్వసనీయ సేవలతో కూడిన టెక్నాలజీని అందించడమే మా లక్ష్యం" అన్నారు. అదనంగా, 60కిపైగా క్రోమా స్టోర్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక 'డ్రీమ్జోన్ల ద్వారా వినియోగదారులు లైవ్ డెమోలతో ఉత్పత్తులను ప్రత్యక్షంగా అనుభవించవచ్చు. బలమైన వారంటీ, విస్తృత సర్వీస్ నెట్వర్క్తో డ్రీమ్ టెక్నాలజీ భారత కుటుంబాలకు మరింత సౌకర్యవంతమైన జీవనాన్ని అందిస్తోంది.

## జనవరి దుబాయ్ వినోద వైభవ ఉత్సవాలు




జనవరి 2026లో దుబాయ్ ప్రపంచస్థాయి వినోదం, సంగీతం, కళలు, క్రీడలు, కుటుంబోత్సవాలతో సందడిగా మారనుంది. అంతర్జాతీయ సంగీత కార్యక్రమాలు, హాస్య ప్రదర్శనలు, నాట్య నృత్య రూపకాలు, గుర్రపు పందాలు, కళా ఉత్సవాలు, తీరప్రాంత వేడుకలు మరియు కుటుంబానుకూల అనుభవాలతో నగరం పర్యాటకులకు సంపూర్ణ అనుభూతిని అందిస్తుంది. సంగీత ప్రియుల నుంచి కళాభిమానులు, క్రీడాభిమానులు, పిల్లలతో వచ్చే కుటుంబాల వరకు అందరికీ అనువైన కార్యక్రమాలు ఈ నెలంతా జరుగుతాయి. ఉత్సాహం, సృజనాత్మకత, సంస్కృతి కలిసి దుబాయ్ను జనవరిలో మరింత ప్రత్యేక గమ్యస్థానంగా నిలబెడతాయి.

## హెచ్డిఎఫ్సి బ్యాంక్: త్రైమాసిక ఆర్థిక ఫలితాల సారాంశం

HDFC BANK

డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికానికి హెచ్డిఎఫ్సి బ్యాంక్ బలమైన ఆర్థిక ప్రదర్శనను నమోదు చేసింది. బ్యాంక్ నికర ఆదాయం వార్షిక ప్రాతిపదికన 8.9 శాతం పెరిగి ₹458.7 బిలియన్లకు చేరగా, నికర వడ్డీ ఆదాయం 6.4 శాతం వృద్ధితో ₹326.2 బిలియన్లుగా నమోదైంది. ఇతర ఆదాయం ₹132.5 బిలియన్లుగా ఉండగా, ఫీజులు--కమీషన్లు మరియు ట్రేడింగ్ లాభాలు ముఖ్యంగా తోడ్పడ్డాయి. నిర్వహణ వ్యయాలు నియంత్రణలో ఉండటంతో వ్యయ--ఆదాయ నిష్పత్తి 39.2 శాతంగా ఉంది. నిబంధనలు మరియు అనుకోని వ్యయాల తర్వాత లాభానికి ముందు లాభం ₹242.6 బిలియన్లు కాగా, పన్నుల అనంతర లాభం ₹186.5 బిలియన్లుగా నమోదై గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 11.5 శాతం వృద్ధిని సాధించింది.

## ఐడిబిఐ బ్యాంక్ త్రైమాసిక ఆర్థిక ఫలితాల సారాంశం

IDBI BANK


డిసెంబర్ 31, 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరం 2026 మూడో త్రైమాసికంలో ఐడిబిఐ బ్యాంక్ స్థిరమైన వృద్ధిని నమోదు చేసింది. నికర లాభం ₹1,935 కోట్లుగా ఉండగా, ఆపరేటింగ్ లాభం ₹1,917 కోట్లకు చేరింది. మొత్తం వ్యాపారం ₹5,46,643 కోట్లకు పెరిగి 12 శాతం వృద్ధి సాధించగా, మొత్తం డిపాజిట్లు ₹3,07,858 కోట్లతో 9 శాతం, నికర రుణాలు ₹2,38,786 కోట్లతో 15 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆస్తుల నాణ్యతలో గణనీయమైన మెరుగుదలతో స్థూల నిరర్థక ఆస్తులు 2.57 శాతానికి తగ్గగా, నికర నిరర్థక ఆస్తులు 0.18 శాతంగా నిలిచాయి. మూలధన పరిపుష్టి బలంగా ఉండి మూలధన సరిపోతు నిష్పత్తి 24.63 శాతానికి చేరింది. డిజిటల్ స్వీకరణ, భద్రత మరియు మోసాల నియంత్రణలో ప్రతిభకు గాను బ్యాంక్ ప్రతిష్టాత్మక అవార్డులు పొందింది. మొత్తంగా, ఐడిబిఐ బ్యాంక్ లాభదాయకత, మూలధన బలం మరియు ఆస్తుల నాణ్యతలో సానుకూల పురోగతిని ప్రదర్శించింది.

## విజయ్ సేతుపతి విభిన్న రంగుల సినిమా వేడుక




అంచనాలకు అందని నటన, లోతైన భావోద్వేగాలు, విభిన్న పాత్రలతో విజయ్ సేతుపతి భారతీయ సినిమాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా టాటా ప్లే బింజ్లో అందుబాటులో ఉన్న ప్రత్యేక చిత్రాల సమాహారం ఆయన నటనా వైవిధ్యాన్ని అద్భుతంగా ఆవిష్కరిస్తుంది. క్రూరమైన ప్రతినాయకుడిగా, నిజాయితీగల పోలీసుగా, సరదా పాత్రల్లోనూ, సాహసోపేతమైన విభిన్న పాత్రల్లోనూ ఆయన చూపిన నటన ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఉత్కంఠభరిత కథలు, భావోద్వేగ నాటకాలు, వినూత్న ప్రయోగాలతో కూడిన ఈ చిత్రాలు విజయ్ సేతుపతిని ఒక సంపూర్ణ నటుడిగా నిలబెడతాయి. ఒకే యాప్లో అనేక వినోద వేదికలతో టాటా ప్లే బింజ్ ఈ పుట్టినరోజు వేడుకను మరింత ప్రత్యేకంగా మారుస్తుంది.

## భారతీయ సృష్టికర్తలకు ఇన్స్టాగ్రామ్ కొత్త శక్తి



మెటా సంస్థ ఇన్స్టాగ్రామ్ మరియు ఫేస్బుక్లో భారతీయ సృష్టికర్తలకు గ్లోబల్ ప్రేక్షకులను చేరుకునేలా కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చింది. మెటా కృత్రిమ మేధస్సు సహాయంతో రీల్స్ను బెంగాలీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠీ భాషల్లోకి అనువదించడం, స్వరం మార్చడం మరియు పెదవుల కదలికలకు సరిపోల్చడం ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల సృష్టికర్తల స్వర స్వభావం అలాగే ఉండి, ఇతర భాషల ప్రేక్షకులను సులభంగా చేరుకోవచ్చు. అదనంగా, ఎడిట్స్లో దేవనాగరి మరియు బెంగాలీ--అస్సామీస్ లిపుల్లో కొత్త భారతీయ అక్షరరూపాలు ప్రవేశపెట్టడంతో హిందీ, మరాఠీ, బెంగాలీ, అస్సామీ భాషల్లో పాఠ్యాన్ని ఆకర్షణీయంగా రూపొందించవచ్చు. ఈ నవీకరణలు భారతదేశంలో డిజిటల్ సృజనాత్మకతను మరింత విస్తరించడంలో కీలకంగా నిలవనున్నాయి.

## చెటక్ సి ఇరవై ఐదు కొత్త నగర ప్రయాణం



బజాజ్ ఆటో సంస్థ నగర ప్రయాణ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కొత్త విద్యుత్ స్కూటర్ చెటక్ సి ఇరవై ఐదును పరిచయం చేసింది. లోహ దేహ నిర్మాణం, ఆధునిక ఆకృతి, యువతను ఆకట్టుకునే రంగులతో ఈ స్కూటర్ సులభమైన ప్రయాణానుభూతిని అందిస్తుంది. శక్తివంతమైన బ్యాటరీతో మంచి దూర ప్రయాణ సామర్థ్యం, తక్కువ సమయంలో ఛార్జింగ్ సౌలభ్యం, నగర రద్దీ వీధుల్లో సులువుగా నడిచే సామర్థ్యం దీని ప్రత్యేకత. భద్రతా సౌకర్యాలు, సరిపడ నిల్వ స్థలం, నమ్మకమైన నిర్మాణంతో కుటుంబాలు, యువత, మహిళలకు అనువైన ఎంపికగా నిలుస్తుంది. విస్తృత సేవా నెట్వర్క్తో కలిసి చెటక్ సి ఇరవై ఐదు నగర జీవనానికి సరైన, విశ్వసనీయమైన విద్యుత్ వాహనంగా నిలవనుంది.

## ఎల్ అండ్ టీ ఫైనాన్స్ రికార్డు లాభాలు

L&T Finance

లార్సన్ అండ్ టూబ్రో ఫైనాన్స్ సంస్థ డిసెంబర్ ముప్పై ఒకటితో ముగిసిన ఆర్థిక సంవత్సరం రెండువేల ఇరవై ఆరు మూడో త్రైమాసికంలో చరిత్రలోనే అత్యధిక లాభాలను నమోదు చేసింది. ఒక్కసారిగా వచ్చిన కార్మిక చట్ట నిబంధనల ప్రభావాన్ని మినహాయిస్తే నికర లాభం ఏడువందల అరవై కోట్లకు చేరి గత సంవత్సరంతో పోలిస్తే ఇరవై ఒక శాతం వృద్ధిని సాధించగా, మొత్తం రుణపుస్తకం మరియు చిల్లర వ్యాపార విస్తరణలో బలమైన పురోగతి కనిపించింది. ద్విచక్ర వాహనాలు, రైతు రుణాలు, వ్యక్తిగత రుణాలు, గృహ రుణాలు వంటి విభాగాల్లో రికార్డు స్థాయి రుణ మంజూర్లు జరిగాయి. వడ్డీ మార్జిన్లు మెరుగుపడటం, గ్రామీణ వ్యాపారంలో వసూళ్ల సామర్థ్యం గణనీయంగా పెరగడం, ఆస్తుల నాణ్యత బలపడటం సంస్థ పనితీరుకు తోడ్పడ్డాయి. ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధస్సు ఆధారిత రుణ నిర్వహణ వ్యవస్థలు, డిజిటల్ వేదికల వినియోగంతో ప్రమాద నియంత్రణను మెరుగుపరుస్తూ స్థిరమైన లాభదాయక వృద్ధి దిశగా సంస్థ ముందుకు సాగుతోంది.

## క్లాసిక్ లెజెండ్స్ డిజైన్ ఫస్ట్ పేటెంట్




క్లాసిక్ లెజెండ్స్ కొత్త పేటెంట్ ద్వారా భారతీయ మోటార్సైకిల్ పరిశ్రమలో డిజైన్ మరియు ఇంజనీరింగ్ ప్రాధాన్యతను మరింత దృఢం చేసింది. ఈ పేటెంట్, 2025 యెజ్డీ అడ్వెంచర్లో మొదట పరిచయమైన సర్దుబడులేని వైసర్ మరియు స్పీడోమీటర్ లక్షణాలతో, రైడర్ వయసు, ఎత్తు, రైడింగ్ సౌకర్యానికి అనుగుణంగా సర్దుబాటు చేసే అవకాశాన్ని ఇస్తుంది. సంస్థ పూర్వం 650సీసీ బీఎస్ఏ గోల్డ్ స్టార్, బీఎస్ఏ స్క్రాంబ్లర్లలో వాడే ఎయిర్ ఫిల్టర్ మల్టిఫ్రీక్వెన్సీ రేసోనేటర్ పేటెంట్తో పరిశ్రమలో కొత్త ప్రాముఖ్యత పొందింది. ససెల్ సింహ, హెడ్ ఆఫ్ ఆర్ అండ్ డీ, ప్రకారం, రైడర్-సెంట్రిక్ ఇంజనీరింగ్, ప్రదర్శన, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి డిజైన్ నిర్ణయం తీసుకోవడం కంపెనీ విధానం. 650సీసీ నుండి 334సీసీ మిడ్-క్యాపాసిటీ ఇంజిన్ల వరకు సంస్థ మోటార్సైకిల్ వ్యవస్థలలో నూతన ఆవిష్కరణలు, అధునాతన ఫీచర్లు, కస్టమైజేషన్ ఎంపికలను అందిస్తూ భారతీయ మరియు గ్లోబల్ మార్కెట్లలో రైడర్ అనుభవాన్ని మెరుగుపరిచింది.

## కౌండిన్య నౌకతో సముద్ర బంధాల పునరుజ్జీవనం



భారత నౌకాదళానికి చెందిన సంప్రదాయ పద్ధతులతో నిర్మించిన కౌండిన్య అనే పడవ గుజరాత్లోని పోర్బందర్ నుంచి బయలుదేరి పదిహేడు రోజుల సాహసయాత్ర అనంతరం ఒమాన్ రాజధాని మస్కట్ను చేరుకోవడం ద్వారా భారత్--ఒమాన్ మధ్య ప్రాచీన సముద్ర సంబంధాలకు కొత్త ఊపునిచ్చింది. అజంతా గుహల చిత్రాల ఆధారంగా రూపుదిద్దుకున్న ఈ పడవలో ఇనుప గుళ్లు లేకుండా తాళ్లతో కట్టిన చెక్క పలకలు, గాలి శక్తిపై ఆధారపడే పత్తి తెరలు, విద్యుత్ లేదా యంత్రాలు లేకపోవడం భారతీయ సంప్రదాయ నౌకా జ్ఞానాన్ని ప్రతిబింబిస్తాయి. విశ్రాంతి గదులు లేకుండా, సాధారణ ఆహారంతో పదహారు మంది సిబ్బంది చేసిన ఈ ప్రయాణం భారత సంస్కృతి, చరిత్ర, స్థిరమైన జీవన విధానాలకు ప్రతీకగా నిలిచి, భారత సముద్ర రాజనీతిని మరింత బలపరిచే ఘట్టంగా నిలిచింది.

## చట్టవిరుద్ధ సిగరెట్ వ్యాపారంపై భారత్ హెచ్చరిక



ప్రపంచం వివిధ దేశాలలో చెత్త సిగరెట్ వ్యాపారానికి ఎదుర్కొంటున్న సమస్యలు భారత్ కోసం హెచ్చరికగా నిలుస్తున్నాయి. దక్షిణాఫ్రికాలో లీగల్ మార్కెట్పై చెత్త సిగరెట్ ఒత్తిడి కారణంగా పెద్ద ఫ్యాక్టరీ మూతపడినట్లే, అజర్బైజాన్లో మాజీ కస్టమ్స్ అధికారి సిగరెట్ చోరీ కేసులో అరెస్ట్ అయ్యారు. ఈ సందర్భాలు చూపిస్తున్నాయి, అధిక పన్నులు పెట్టినప్పుడు అక్రమ రేట్రేగ్ నెట్వర్క్లను నియంత్రించడం కష్టం అవుతుంది, అవి చట్టపరమైన మార్కెట్లను దెబ్బతీస్తాయి, పర్యవేక్షణ వ్యవస్థలను లోపల దాడి చేస్తాయి. భారత్లో ఇప్పటికే అక్రమ సిగరెట్లు వినియోగంలో పెద్ద శాతం ఆక్రమించాయి, సంవత్సరానికి ₹23,000 కోట్లకు పైగా ప్రభుత్వ ఆదాయ నష్టం కలిగిస్తాయి. కాబట్టి, పన్ను విధానంలో అధిక షాక్ ఇవ్వడం కాకుండా, స్థిరమైన, సమతౌల్య పన్ను విధానం మరియు బలమైన అమలు వ్యవస్థ కలిగి ఉండటం ద్వారా చట్టపరమైన మార్కెట్ను రక్షించి, అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోవడం అవసరం.

## భారత్క్లౌడ్ కృత్రిమ మేధస్సు క్లౌడ్ భాగస్వామ్యం



భారత్లో కృత్రిమ మేధస్సుకు అనుకూలమైన సార్వభౌమ క్లౌడ్ మౌలిక వసతుల అభివృద్ధికి భారత్క్లౌడ్ సంస్థ జేఎల్ఎల్ను సలహాదారు భాగస్వామిగా నియమించింది. వచ్చే ఐదేళ్లలో భారీ పెట్టుబడులతో దేశంలోని ప్రధాన మహానగరాలు, ద్వితీయ మరియు తృతీయ శ్రేణి పట్టణాల్లో ఆధునిక ఎడ్జ్ క్లౌడ్ కేంద్రాలను ఏర్పాటు చేయడమే ఈ భాగస్వామ్య లక్ష్యం. ఐదు జీ, ఐఓటీ, కృత్రిమ మేధస్సు సాంకేతికతలను సమన్వయం చేస్తూ డిజిటల్ పాలన, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బలమైన పంపిణీ చేయబడిన క్లౌడ్ వ్యవస్థను నిర్మించనున్నారు. డేటా సార్వభౌమత్వం, భద్రత, స్థిరత్వం, పునరుత్పాదక శక్తి వినియోగం మరియు పర్యావరణ బాధ్యతలపై దృష్టి సారిస్తూ భారత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఈ చర్య కీలక మైలురాయిగా నిలవనుంది.

## ఆమెజాన్ రిపబ్లిక్ డే బిజినెస్ డీల్లు




ఆమెజాన్ బిజినెస్ 2026 రిపబ్లిక్ డే సేల్లో బిజినెస్ ఖాతాదారులకు అధిక రాయితీలు మరియు బల్క్ కొనుగోలు ప్రయోజనాలను అందిస్తోంది. ఆఫీసు ఫర్నిచర్, ప్యాకేజింగ్ సరఫరాలు, ల్యాప్టాప్లు, టాబ్లెట్లు, ఐటి పరికరాలు, సెక్యూరిటీ కెమెరాలు మరియు ఇండస్ట్రియల్ ఉత్పత్తులపై 40%-80% వరకు తగ్గింపులు ఉన్నాయి. అదనంగా, బల్క్ కొనుగోళ్లపై 6% వరకు అదనపు రాయితీ మరియు ప్రీపెయిడ్ ఆర్డర్లపై ₹9,999 వరకు క్యాష్బ్యాక్ పొందవచ్చు. హెచ్పి, స్యామ్సంగ్, లెనోవో, ఫిలిప్స్, ప్రెస్టీజ్, బోష్, ఎల్జి వంటి ప్రముఖ బ్రాండ్ల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఈ సేల్లో బిజినెస్లకు తక్కువ ఖర్చులో నాణ్యమైన ఉత్పత్తులు, బల్క్ డిస్కౌంట్లు, సులభమైన ఆన్లైన్ కొనుగోలు అనుభవం లభిస్తుంది, వీటివల్ల సంస్థలు వారి ఆపరేషన్లను సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చు.

# బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం రావాలి



● ఇందుకు సమయం ఆసన్నమైంది ●బంగాల్‌లోని మాల్దాలో పర్యటించిన మోడీ ● టీఎంసీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ప్రధాని

న్యూఢిల్లీ : బంగాల్ ప్రజలు నిజమైన మార్పును కోరుకుంటున్నారని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాల్సిన సమయం వచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. టీఎంసీ అవినీతి, హింసతో నిండిన పార్టీ అని మండిపడ్డారు. బిహార్‌లో ఎన్ డీఏ విజయం సాధించిందని, ఇప్పుడు బంగాల్ సమయం వచ్చిందని స్పష్టం చేశారు. శనివారం బంగాల్‌లోని మాల్దాలో పర్యటించిన ప్రధాని మోదీ హావ్ డా– అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య తిరిగే వందే భారత్ తొలి స్లీపర్ రైలును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పబ్లిక్ మీటింగ్ ఆయన మాట్లాడారు. శనివారం నుంచి వందేభారత్ స్లీపర్ క్లాస్ రైళ్లు బంగాల్‌లోని హౌరా నుంచి అసోంలోని గువహతి మధ్య రాకపోకలు సాగిస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు. కాళీ మాతకు నెలవైన పుణ్యభూమిని కామాఖ్య మాత పూజలు అందుకునే పుడమితో ఈ రైలు అనుసంధానిస్తుందని చెప్పారు. ఈ మార్గంలో 'వందేభారత్'లో ప్రయాణంతో మర్చిపోలేని, సౌకర్యవంతమైన, అద్భుత అనుభవాన్ని ప్రయాణికులు పొందుతారని తెలిపారు."ప్రస్తుతం భారతీయ రైల్వే ఆధునికీకరణ దశలో ఉంది. దేశ రవాణా సౌకర్యాలను ఆధునీకరించడంతో పాటు స్వయం సమృద్ధిపై మేం ఫోకస్ పెట్టాం. వందేభారత్‌లు మేడిన్ ఇండియా రైళ్లు. ఇప్పుడు ఐరోపా, అమెరికా కంటే ఎక్కువ రైల్వే బోగీలను భారత్ తయారు చేస్తోంది. ఈ మార్పు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలుస్తోంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**నాడు విదేశీ రైళ్ల వీడియోలు చూసేవాళ్లం!** ఒకప్పుడు విదేశీ రైళ్ల ఫొటోలు, వీడియోలను చూసి, ఇలాంటివి మనదేశంలో ఎప్పటికొస్తాయో అని భారతీయులు అనుకునేవారని ప్రధాని మోదీ తెలిపారు. ఇప్పుడు అవే తరహా రైళ్లలో భారతీయులు నిత్యం ప్రయాణిస్తున్నారని ఆయన చెప్పారు. విదేశీయులు భారతీయ అధునాతన రైళ్ల వీడియోలు తీసి, ఇక్కడ విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయనే విషయాన్ని ప్రపంచానికి చెబుతున్నారని మోదీ పేర్కొన్నారు.

**కేంద్ర పథకాల నుంచి బంగాలీలను దూరం చేస్తున్నారు!**
"మమతా బెనర్జీ సర్కారు బంగాల్ ప్రజలను కేంద్ర ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భారత్ నుంచి లబ్ధి పొందకుండా అడ్డుకుంటోంది. ఆ పథకంతో దేశంలోని అల్ప ఆదాయ వర్గాల ప్రజలంతా ఉచితంగా ఆరోగ్య బీమా కవరేజీని పొందొచ్చు. మనసులేని, కర్కశమైన మమతా బెనర్జీ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోపిడీ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ సహాయం బంగాల్ ప్రజలకు చేరకుండా అడ్డుపడుతోంది. మేం వరద సహాయక నిధులను 40 సార్లు బంగాల్‌కు పంపించాం. కానీ వాటిని బాధిత కుటుంబాలకు మమత సర్కారు పంపిణీ చేయలేదు. పేదలకు చెందాల్సిన ధనాన్ని అవినీతిమయ టీఎంసీ ప్రభుత్వం లూటీ చేస్తోంది. నాకు, బంగాల్ ప్రజలకు శత్రువుగా టీఎంసీ ప్రభుత్వం మారింది. బంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు ఉండాలి. ఉచిత రేషన్ అందాలి. సంక్షేమ పథకాల ప్రయోజనాలన్నీ లభించాలి. ఇందుకోసం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క అవకాశాన్ని ఇచ్చి చూడాలి. తప్పకుండా బంగాలీలు మార్పును కోరుకుంటారని నేను నమ్ముతున్నాను" అని ప్రధాని మోదీ తెలిపారు.

**బంగాల్‌లోనూ మార్పు! :** "విభజన రాజకీయాలు చేసే వాళ్లే దశాబ్దాల పాటు తూర్పు భారత రాష్ట్రాలను పరిపాలించారు. వాటికి విద్వేష, విభజన రాజకీయాల సంకెళ్ల నుంచి బీజేపీయే విముక్తి కల్పించింది. బీజేపీ ప్రభుత్వాల సుపరిపాలనను పొందుతున్న రాష్ట్రాలు ఇప్పుడు బంగాల్ చుట్టూ ఉన్నాయి. తొలిసారిగా ఒడిశాలోనూ బీజేపీ సర్కారు ఏర్పడింది. చాలా ఏళ్లుగా బీజేపీని త్రిపుర విశ్వసిస్తోంది. అసోంలో ఇటీవలే జరిగిన పలు ఎన్నికల్లో బీజేపీ రాణించింది. అక్కడి ప్రజలు మాపై నమ్మకాన్ని ఉంచారు. బిహార్ సైతం ఎన్‌డీఏ పాలననే కోరుకున్నారు. మా కూటమినే ఆశీర్వదించారు. తదుపరిగా బంగాల్‌లోనూ బీజేపీ సుపరిపాలన అందాల్సి ఉంది. ఈ సభకు వచ్చిన ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే బంగాల్‌లోనూ ప్రభుత్వం మారుతుందని అనిపిస్తోంది. అత్యంత బాధ్యతారహిత, నిరంకుశ టీఎంసీ సర్కారును తొలగిస్తేనే బంగాల్ డెవలప్ సాధ్యమవుతుంది" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

**ఎవ్వరూ అంచనా వేయని ప్రాంతాల్లోనూ గెలుస్తున్నాం!** "మహారాష్ట్ర, తిరువనంతపురం (కేరళ) మున్సిపల్ ఎన్నికల్లోనూ బీజేపీ గెలిచింది. మహారాష్ట్ర మున్సి పల్ ఎన్నికల విజయం చారిత్రకమైంది. ప్రత్యేకించి ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌లో మేం గొప్ప గెలుపును పొందాం. ఎవ్వరూ అంచనా వేయని ప్రాంతాల్లోనూ ఇప్పుడు బీజేపీ విజయాలను సాధిస్తోంది. దేశ ప్రజలకు బీజేపీపై బలపడుతున్న నమ్మకం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయి. ప్రత్యేకించి దేశంలోని జెన్ జీకి బీజేపీ వికాస నమూనాపై పూర్తి విశ్వాసం ఉంది. బీజేపీ గురించి దశాబ్దాలుగా అబద్ధాలు, వదంతుల ప్రచారం జరిగిన ఏరియాల్లోనూ ఇప్పుడు ప్రజలు మాకు ఓట్లు వేస్తున్నారు. అందుకే వరుస విజయాలు బీజేపీని వరిస్తున్నాయి. బంగాల్ ప్రజలు కూడా బీజేపీని ఆశీర్వదిస్తారని నేను నమ్ముతున్నాను" అని ప్రధాని మోదీ తెలిపారు

**వరద బాధితుల కన్నీళ్లను మమత పట్టించుకోలేదు :** "బంగాల్‌లోని మాల్దా ప్రాంతంలో ఫ్యాక్టరీలు లేవు. దీనివల్ల రాష్ట్రంలోని మాల్దా, ముర్షిదాబాద్ ప్రజలు ఉద్యోగాలను వెతుక్కుంటూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. మమతా బెనర్జీ సర్కారు విధానాల వల్ల రాష్ట్రంలోని మామిడి రైతులు బాగా నష్టపోయారు. బాగా బాధపడ్డారు. ప్రత్యేకించి వరదల సమయంలో మమత ప్రభుత్వం చాలా నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. గంగా, ఫులాహార్ నదుల వరదల వల్ల వందలాది మంది నిలువ నీడను కోల్పోయారు. ఆ సమయంలో వరద బాధితులు పెట్టుకున్న కన్నీళ్లను మమత పట్టించుకోలేదు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సాయం చేయడానికి మేం పంపిన నిధులను టీఎంసీ సర్కారు లూటీ చేసింది. మేం గెలిస్తే వరద నివారణకు పకడ్బందీ చర్యలు చేపడతాం. మాల్దాలో మామిడి రైతులకు మంచిరోజులు తెస్తాం. మామిడి రైతుల కోసం మరిన్ని కోల్డ్ స్టోరేజీలను అందుబాటులోకి తెస్తాం" అని ప్రధాని మోదీ హామీలు ఇచ్చారు.



# 150 వసంతాల వందేమాతరం థీమ్‌తో రిపబ్లిక్ డే పరేడ్

● వారసత్వాన్ని చాటేలా 30 శకటాల ప్రదర్శన ● దేశ రాజధాని దిల్లీలో జరగనున్న రిపబ్లిక్ డే పరేడ్
● జాతీయ గేయం వందేమాతరానికి సంబంధించిన పెయింటింగ్‌లను ప్రదర్శన ● సాంస్కృతిక కళా ప్రదర్శనలు

న్యూఢిల్లీ : 150 వసంతాల వందేమాతరం అనే థీమ్‌తో ఈసారి దేశ రాజధాని దిల్లీలో రిపబ్లిక్ డే పరేడ్ జరగనుంది. ఈసందర్భంగా జాతీయ గేయం వందేమా తరానికి సంబంధించిన పెయింటింగ్‌లను ప్రదర్శిస్తారు. పుష్పాలంకరణలు చేస్తారు. సాంస్కృతిక కళా ప్రదర్శనలను నిర్వహిస్తారు. వందేమాతరాన్ని దేశానికి అందించిన బంకిమ్ చంద్ర ఛటర్జీకి నివాళులు అర్పిస్తారు. పరేడ్ ముగింపు కార్యక్రమంలో వందేమాతరం అని రాసి ఉన్న బ్యానర్‌ను భారీ సైజు బెలూన్లతో గాలిలోకి విడుదల చేస్తారు. వివిధ రంగాలకు చెందిన 10వేల మందికిపైగా ప్రత్యేక అతిథులకు పంపనున్న జనవరి 26 పరేడ్ ఆహ్వాన పత్రాలపై 150 వసంతాల వందేమాతరం థీమ్‌ను అద్దంపట్టే లోగో కూడా ఉంటుంది. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని, ప్రస్తుత వికాసాన్ని చాటిచెప్పేలా 30 శకటాలను పరేడ్‌లో ప్రదర్శించనున్నారు. స్వతంత్రతా కా మంత్ర – వందే మాతరం, సమృద్ధి కా మంత్ర – ఆత్మనిర్భర్ భారత్ అనే థీమ్‌అబశ్రీశ్రీతో కూడిన శకటాలను పరేడ్ కోసం సిద్ధం చేస్తున్నారు. ఈసారి భారత రిపబ్లిక్ డే పరేడ్‌అబశ్రీశ్రీలో ముఖ్య అతిథులుగా యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లీయెన్ పాల్గొననున్నారు.

**కర్తవ్య పథ్‌ ఆవరణలో తేజేంద్ర కుమార్ మిత్రా పెయింటింగ్స్ :** రిపబ్లిక్ డే పరేడ్ జరగనున్న కర్తవ్య పథ్ ఆవరణ చుట్టూ ప్రముఖ చిత్రకారుడు తేజేంద్ర కుమార్ మిత్రా గీసిన వందేమాతరం పెయింటింగ్‌ల ప్రింట్లను ప్రదర్శిస్తామని సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. వందేమాతర గేయంలోని ప్రారంభ వాక్యాలతో ఆయన అద్భుతంగా గీసిన పెయింటింగ్‌లు 1923లోనే 'వందే మాతరం ఆల్బమ్ఞ‌అబశ్రీశ్రీలో ప్రచురితమయ్యాయని తెలిపారు. 103 ఏళ్ల తర్వాత ఇప్పుడు వాటన్నింటిని చూసే అవకాశం పరేడ్‌కు వచ్చే వారికి లభిస్తుందన్నారు. భారత సైన్యం, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఆర్‌పీఎఫ్) కలిసి జనవరి 19 నుంచి 26 వరకు వందేమాతరం థీమ్‌తో దేశంలోని 120కిపైగా నగరాల్లోని 235 ప్రాంతాల్లో బ్యాండ్ పర్ఫామెన్స్‌లు ఇస్తాయని తెలిపారు.

**ఏ థీమ్‌తో ఏ శకటం ? :** రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రదర్శించనున్న 30 శకటాలలో 17 శకటాలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందినవి. మిగతా 13 శకటాలు వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సేవలకు సంబంధించినవి. మొత్తం 30 శకటాలలో దాదాపు 2,500 మంది కళాకారులు ప్రదర్శనలు ఇవ్వనున్నారు.
గుజరాత్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల శకటాలు వందేమాతరం థీమ్‌తో ఉంటాయి.
భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామం థీమ్‌తో బంగాల్ శకటం ఉంటుంది.
కేంద్ర హౌజింగ్, పట్టణ వ్యవహారాల శాఖ శకటంపై 150 వసంతాల వందేమాతరం థీమ్‌ను పూల అలంకరణతో ప్రదర్శించనున్నారు.
వందేమాతరం : దేశపు ఆత్మఘోష అనే థీమ్‌తో కూడిన శకటాన్ని కేంద్ర సాంస్కృతిక శాఖ ప్రదర్శించనుంది.
ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో రక్షణ శాఖ శకటాన్ని ప్రదర్శించనుంది. భారత త్రివిధ దళాల ఉమ్మడి శౌర్య పరాక్రమాలను చూపేలా ఈ శకటం ఉంటుంది.
అసోం రాష్ట్రం ఆశిరాకాండి అనే కళా గ్రామాన్ని శకటంలో ప్రదర్శించనుంది.
మహారాష్ట్ర శకటంలో గణేశ్ మహోత్సవ్‌ను ఆత్మనిర్భరతకు ప్రతీకగా చూపనున్నారు.
నేల నుంచి సిలికాన్ దాకా అనే థీమ్‌తో ఒడిశా శకటం ఉండనుంది. వికాసాన్ని, సంప్రదాయంతో ముడిపెట్టి చూపడం దీని లక్ష్యం.
ఈవీ తయారీ హబ్‌గా భారత్ ఎదుగుతున్న తీరును అద్దంపట్టేలా తమిళనాడు శకటం ఉంటుంది.
వాటర్ మెట్రో,100శాతం డిజిటల్ పాలనను అద్దంపట్టేలా కేరళ శకటం ఉంటుంది.




హార్న్‌బిల్ పండుగను సాంస్కృతిక ఘనత, పర్యాటక ఆకర్షణ, ఆత్మనిర్భరతలకు ప్రతీకగా చూపే శకటాన్ని నాగాలాండ్ ప్రదర్శించనుంది.

**వీవీఐపీ ట్యాగ్స్‌కు బదులుగా నదుల పేర్లు** ఈసారి రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహణలో పలు కీలక మార్పులు జరగనున్నాయి. ఇంతకుముందు ప్రత్యేక అతిథుల కుర్చీలు ఉండే ఏరియాల్లో వీవీఐపీ లాంటి ట్యాగ్‌లను రాసి అతికించే వారు. ఈసారి వాటిని అతికించడం లేదు. ఇందుకు బదులుగా ప్రత్యేక అతిథులు కూర్చునే ప్రతీ ప్రాంగణానికి ఒక్కో భారతీయ నది పేరును పెట్టనున్నారు. వ్యాపారం, కళలు, వ్యవసాయం, ఉద్యోగ కల్పన, వైవిధ్యం, టెక్నాలజీ, స్టార్టప్‌లు, స్వయం సహాయక సంఘాలు వంటి వివిధ విభాగాలకు చెందిన వారిని ఈసారి ప్రత్యేక అతిథులుగా కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. ఈసారి ప్రత్యేక అతిథులుగా పరేడ్‌కు హాజరుకానున్న వారిలో ఎక్కువ మంది కొత్తవారే అని రక్షణ శాఖ కార్యదర్శి ఆర్‌కే సింగ్ వెల్లడించారు. తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మాట్‌ను భారత ఆర్మీ ప్రదర్శించనుంది. ఇప్పటివరకు తాము దేశానికి అందించిన సేవల వివరాలను భారత వాయుసేన విన్యాసాల రూపంలో ప్రదర్శించనుంది.

# ఇక పురుషులకూ ఫ్రీ బస్

● మహిళలకు రూ.2000 వేలు, భలే ఛాన్స్! ● ఏఐఏడీఎంకే తొలి దశ మేనిఫెస్టో విడుదల



చెన్నై తమిళనాడులో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు మేనిఫెస్టోల పేరిట వరాలు కురిపిస్తున్నాయి. ఏఐఏడీఎంకే తొలి దశ మేనిఫెస్టోను శనివారం విడుదల చేసింది. ఇందులో మహిళలకు రూ.2,000 ఆర్థికసాయం, పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చింది.కుల విలక్కు పథకం కింద మహిళలకు ప్రతి నెలకు రూ.2,000 ఆర్థిక సహాయం, సిటీ బస్సుల్లో పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం, అమ్మ ఇల్లం యోజన కింద నిరాశ్రయులకు ఇంటి నిర్మాణం చేస్తామని మేనిఫెస్టోలో తెలిపింది. తమ మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేశామని ఏఐఏడీఎంకే ప్రకటించింది.

**ఐదు కీలక హామీలు :** అసెంబ్లీ ఎన్నికల తొలి విడత మేనిఫెస్టోలో ఏఐఏడీఎంకే ఐదు కీలక హామీలను ప్రకటించింది.

**మహిళలకు రూ.2000 :** ఏఐఏడీఎంకే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కుల విలక్కు పథకం కింద రేషన్ కార్డులున్న మహిళలకు కుటుంబానికి ఒక్కొక్క చొప్పున నెలకు రూ.2,000 అందించనున్నారు. ఈ మొత్తాన్ని మహిళల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. ఈ పథకం ఆర్థిక సమతుల్యతను తొలగిస్తుందని ఏఐఏడీఎంకే తెలిపింది.

**పురుషులకు ఫ్రీ బస్ :** ప్రస్తుతం మహిళలకు మాత్రమే ఉన్న ఉచిత బస్సు ప్రయాణం ఉండగా..ఏఐఏడీఎంకే ప్రభుత్వం ఏర్పడితే.. సిటీ బస్సుల్లో ప్రయాణించే పురుషులకు కూడా ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తామని పేర్కొంది.

**అందరికీ ఇండ్లు :** అమ్మ ఇల్లం యోజన పథకం కిందొ గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని వారికి కాంక్రీట్ ఇండ్లు నిర్మిస్తామని ఏఐఏడీఎంకే హామీ ఇచ్చింది. అదేవిధంగా, పట్టణ ప్రాంతాల్లో సొంత ఇళ్లు లేని వారికి 'అమ్మ ఇల్లం యోజన' ద్వారా ఉచితంగా భూమిని కొనుగోలు చేసి అపార్ట్‌మెంట్ ఇళ్లను నిర్మిస్తామని తెలిపింది.

**ఉపాధి హామీ పథకం :** 100 రోజుల ఉపాధి పథకాన్ని 125 రోజులకు పొడిగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. గ్రామీణ ప్రాంతాల ఈ పథకాన్ని 150 రోజులకు పెంచుతామని ఏఐఏడీఎంకే మేనిఫెస్టోలో పేర్కొంది.

**ద్విచక్ర వాహనాలకు సబ్సిడీ:** అమ్మ ద్విచక్ర వాహన పథకం కింద రూ.25,000 సబ్సిడీ అందిస్తామని తెలిపింది. అలాగే 5 లక్షల మంది మహిళలకు అమ్మ ద్విచక్ర వాహనాలు అందిస్తామని మేనిఫెస్టోలో వెల్లడించింది.



# ఇరాన్‌లో 800 మందికి ఉరిశిక్ష రద్దు

● ఇరాన్ నిర్ణయాన్ని ఎంతో గౌరవిస్తున్నట్లు పేర్కొన్న ట్రంప్ ● - అమెరికా అధ్యక్షుడి కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్ : ఇరాన్ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో అరెస్టైన 800 మందికి విధించాల్సిన ఉరిశిక్షలను ఇరాన్ ప్రభుత్వం రద్దు చేసిందని ట్రంప్ వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని తాను ఎంతో గౌరవిస్తున్నట్లు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. శుక్రవారం (స్థానిక కాలమానం ప్రకారం) వైట్ హౌస్ సౌత్ లాన్‌లో మీడియాతో మాట్లాడిన ట్రంప్, "ఇరాన్‌లో నిన్న 800 మందికి పైగా ఉరి వేయాల్సి ఉంది. కానీ ఆ శిక్షలను రద్దు చేశారు. ఈ నిర్ణయాన్ని నేను ఎంతో గౌరవిస్తున్నాను" అని చెప్పారు. ఆ తర్వాత ట్రూత్ సోషల్లో పోస్ట్ పెట్టారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలు ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన నెలకొన్న సమయంలో రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**నిరసనలపై అంతర్జాతీయ ఆందోళన :** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే. ఆందోళనకారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీగా అరెస్టులు జరగడం, ఉరిశిక్షలపై వార్తలు రావడం ప్రపంచవ్యాప్తంగా విమర్శలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో గతంలో ట్రంప్ ఇరాన్‌పై సైనిక జోక్యం కూడా ఉండొచ్చని హెచ్చరించారు. అయితే బుధవారం నాడు స్పందించిన ఆయన ఆందోళనకారుల హత్యలు ఆగాయని, ఇక పరిస్థితిని గమనిస్తామని తెలిపారు. సైనిక చర్యపై ఇప్పటికైతే చూసి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

**వైట్ హౌస్ హెచ్చరిక :** ఈఅంశంపై వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ పరిణామాలను అమెరికా అధ్యక్షుడు, ఆయన బృందం నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు. "ఆందోళనకారుల హత్యలు కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని ఇరాన్ ప్రభుత్వానికి ఇప్పటికే హెచ్చరికలు ఇచ్చాం. ఉరిశిక్షలు నిలిపివేయడం ఒక కీలక పరిణామం. అయినప్పటికీ అధ్యక్షుడికి అన్ని ఎంపికలు అందుబాటులోనే ఉన్నాయి" అని ఆమె స్పష్టం చేశారు.

**ఇరాన్‌లో నిరసనల నేపథ్యం :** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని గ్రాండ్ బజార్‌లో డిసెంబర్ 28న మొదలైన నిరసనలు క్రమంగా దేశవ్యాప్తంగా వ్యాపించాయి. ఇరానియన్ కరెన్సీ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేనంతగా విలువ కోల్పోవడం ఇందుకు ప్రధాన కారణం. నీటి కొరత, విద్యుత్ అంతరాయాలు, నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు ఇవన్నీ ప్రజల ఆగ్రహానికి దారితీశాయి. ఆర్థిక సమస్యలపై మొదలైన నిరసనలు క్రమంగా పాలక వ్యవస్థపై తిరుగుబాటుగా మారాయి. అయితే ఈ నిరసనలను ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా అణిచివేసింది. వేలాది మంది మరణించారని మానవ హక్కుల సంస్థలు చెబుతున్నాయి. అమెరికా ఆధారిత హ్యూమన్ రైట్స్ సంస్థల అంచనాల ప్రకారం ఇప్పటివరకు 3 వేల మందికి పైగా మృతి చెందినట్లు సమాచారం. అయితే ఈ సంఖ్యలను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదు.

**మత గురువుల కఠిన వ్యాఖ్యలు:** ఇరాన్‌కు చెందిన కఠినవాద మత గురువు అయతొల్లా అహ్మద్ ఖతామి ఆందోళనకారులకు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను కూడా ఆయన ప్రత్యక్షంగా బెదిరించడం ఉద్రిక్తతలకు కారణమైంది.

**భారత్ సూచనలు :** ఇరాన్‌లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. భద్రతా పరిస్థితులు అస్థిరంగా ఉన్నందున ఇరాన్‌లోభారతీయులు వీలైనంత త్వరగా అక్కడి నుంచి రావాలని సూచిం చింది. భారత పౌరుల భద్రతపై ప్రభుత్వం నిత్యం పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపింది.

**చాబహార్ పోర్టు అంశం :** ఇదే సమయంలో ఇరాన్‌లోని చాబహార్ పోర్టులో భారత్ నిర్వహిస్తున్న కార్యకలాపాలపై అమెరికా విధించిన ఆంక్షల మినహాయింపు గడువు త్వరలో ముగియనుంది. ఈ నేపథ్యంలో దిల్లీ– వాషింగ్టన్ మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. చాబహార్ పోర్టును వ్యూహాత్మకంగా అత్యంత కీలకంగా భావిస్తున్న భారత్, అక్కడి నుంచి వెనక్కి తగ్గే ఆలోచనలో లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అమెరికా ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటూనే భారత ప్రయోజనాలు కాపాడుకునేలా మధ్యమార్గం అన్వేషిస్తున్నట్లు వెల్లడించాయి. ఆ గడువు ఈ ఏడాది ఏప్రిల్‌తో ముగియనుంది.

## రాజ్యసభలో 30ఏళ్లకు పైగా పెండింగులో ఉన్న బిల్

న్యూఢిల్లీ : రాజ్యసభలో ప్రస్తుతం 19 బిల్లులు పెండింగులో ఉన్నట్లు తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. ఇందులో ఓ బిల్లు 1992 నుంచి పెండింగులో ఉండటం గమనార్హం. ఎగువసభ బులెటిన్ ప్రకారం.. జనాభా నియంత్రణ, చిన్న కుటుంబాలను ప్రోత్సహించేందుకు సంబంధించిన బిల్లు ఇది. ఎన్నికల్లో పోటీ చసే వారికి ఇద్దరు పిల్లల నిబంధనను పొందుపరచగా.. ఇద్దరు కన్నా ఎక్కువ పిల్లలు ఉంటే ఎంపీ లేదా ఎమ్మెల్యేనూ అనర్హులుగా ప్రకటించాలని అందులో ప్రతిపాదించారు.1997 నాటి దిల్లీ అద్దెల (సవరణ) బిల్లు కూడా సుదీర్ఘకాలంగా పెండింగులోనే ఉంది. ఈ బిల్లుపై పలు భాగస్వామ్య పక్షాల నుంచి వ్యతిరేకత రావడంతో ముందుకు కదల్లేదు. నాణ్యమైన విత్తనాల అమ్మకం, వీటి ఎగుమతి, దిగుమతులకు సంబంధిన సీడ్స్ బిల్లు 2004 నుంచి పెండింగులోనే ఉంది. అంతర్రాష్ట్ర వలస కార్మికులకు సంబంధించిన ఓ బిల్లు 2011 నుంచి ఆమోదానికి నోచుకోలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు దీనిని ప్రవేశపెట్టారు.వీటితోపాటు భవన నిర్మాణ కార్మికుల బిల్లు, ఉపాధి కల్పన కార్యాలయాల బిల్లు సహా పలు బిల్లులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. లోక్‌సభ రద్దైనప్పుడు పెండింగ్ బిల్లుల గడువు తీరిపోతుంది. వాటిని మళ్లీ ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. కానీ, రాజ్యసభ శాశ్వత సభ.. కాబట్టి ఎప్పటికీ రద్దు కాదు. బిల్లులు సజీవంగా ఉంటాయి.




## పట్టాలెక్కిన తొలి వందేభారత్ స్లీపర్ రైలు..

జెండా ఊపిన ప్రధాని మోడీ



ఇంటర్నెట్ డెస్క్: భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా– అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది.
వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు.ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

# రిపబ్లిక్ డే అలర్ట్..

ఉగ్ర ముప్పుపై నిఘా వర్గాల హెచ్చరికలు



దిల్లీ: ఈ ఏడాది గణతంత్ర వేడుకలను లక్ష్యంగా చేసుకొని దిల్లీలో దాడులకు ఉగ్ర సంస్థలు ప్రణాళికలు రచిస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్ర సంస్థలు రిపబ్లిక్ డే రోజున దిల్లీ సహా దేశంలోని ప్రముఖ నగరాల్లో దాడులకు ప్రయత్నించవచ్చని తెలిపాయి . దేశ అంతర్గత భద్రతను దెబ్బతీసేందుకు ఖలిస్థానీ, ఇతర రాడికల్ హ్యాండ్లర్లు స్థానిక గ్యాంగ్‌స్టర్లను ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నాయి. హరియాణా, పంజాబ్, దిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్‌లలో ఉగ్రనెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపాయి. గతేడాది దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు జరిగిన నేపథ్యంలో.. నిఘా వర్గాల హెచ్చరికలపై అధికారులు అప్రమత్తమయ్యారు. దిల్లీ సహా ఇతర ప్రముఖ నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు

## రాబోయే ఎన్నికల్లోనైనా బిజెపిదే విజయం

మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం హర్షణీయం
విపక్ష పార్టీలకు బుద్ధి చెప్పిన మహారాష్ట్ర అర్బన్ ఓటర్లు
ప్రతికూల రాజకీయాలను తిరస్కరించిన ప్రజల తీర్పు
ఇప్పటికైనా మహారాష్ట్రలోని రాజకీయ పార్టీలు గమనించాలి
ఆంధ్రప్రదేశ్ బిజెపి మీడియా ఇంచార్జ్ కిలారు దిలీప్



అమరావతి, బ్యూరో ప్రతినిధి: దేశంలో రాబోయే ఏ ఎన్నికలోనైనా భారతీయ జనతా పార్టీది విజయం తద్యమని ఆంధ్రప్రదేశ్ బిజెపి మీడియా ఇంచార్జ్ కిలారు దిలీప్ అన్నారు. ఇటీవల నిర్వహించిన మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సాధించిన ఘన విజయం ప్రజాస్వామ్యంలో ప్రజల విశ్వాసానికి నిదర్శనం అని ఆయన అన్నారు. మహారాష్ట్రలో విపక్ష పార్టీలన్నీ ఏకమైనప్పటికీ భారతీయ జనతా పార్టీ తోపాటు మద్దతు తెలిపిన శివసేన సిండే వర్గం అత్యధిక సీట్లు సాధించి ముందు వరుసలో ఉందన్నారు. ఇప్పటికైనా మహారాష్ట్రలోని విపక్ష పార్టీలు అర్థం చేసుకోవాలన్నారు. త్వరలో జరగబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తో పాటు ఇతర రాష్ట్రంలో ఒకవేల ఉప ఎన్నికలు జరిగితే భారతీయ జనతా పార్టీ విజయం సాధించి ముందు వరుసలో ఉంటుందన్నారు. మహారాష్ట్రలో ప్రధానంగా ముంబై, పూణే, నాగపూర్ లాంటి అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో బిజెపి శ్రేణులు విజయం సాధించడం అభినందనీయమన్నారు. పట్టణ స్థానిక సంస్థలలో బీజేపీకి లభించిన ఈ స్పష్టమైన మెజారిటీ పారదర్శక పాలన, అభివృద్ధి ప్రధాన దృక్పథం, ప్రజా కేంద్రిత విధానాలకు ప్రజలు ఇచ్చిన మద్దతును స్పష్టంగా చూపిస్తుందని తెలిపారు. మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల విజయంపై ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ రాష్ట్రంలోనైనా ఏ ఎన్నికల్లోనైనా భారతీయ జనతా పార్టీ విజయం సాధించి ముందు వరుసలో ఉంటుందన్నారు. విపక్ష కూటమి నిరంతరం చేసిన తప్పుడు ప్రచారం, ఆధారంలేని ఆరోపణలు మరియు ప్రతికూల వ్యాఖ్యల మధ్య కూడా మహారాష్ట్ర ప్రజలు అభివృద్ధిని, స్థిరమైన పాలనను ఎంచుకున్నారు. ప్రజల ఆకాంక్షలకు దూరంగా ఉండే ప్రతికూల రాజకీయాలను వారు స్పష్టంగా తిరస్కరించారన్నారు. విపక్ష కూటమి పట్టణాభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సంక్షేమంపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ఇవ్వడంలో విఫలమై, వ్యక్తిగత దాడులు భయపెట్టే ప్రచారానికి పరిమితమైందన్నారు.. ఈ విధమైన రాజకీయ ధోరణికి ప్రజల నుంచి తగిన సమాధానం లభించిందన్నారు. బీజేపీ సాధించిన ఈ విజయం ప్రజలు పనితీరు, బాధ్యతాయుత పాలన, నిజాయితీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారనే విషయాన్ని మరొకసారి రుజువు చేసింది. ప్రజాస్వామ్యంలో ప్రతికూల ప్రచారం కాదు, సానుకూల ఆలోచనలు మరియు అభివృద్ధి దృష్టికోణమే గెలుస్తాయని ఈ ఫలితాలు స్పష్టంగా సూచిస్తున్నాయన్నారు. సహకార సమాఖ్యవాదాన్ని విశ్వసించే జాతీయ పార్టీగా, దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయడానికి బీజేపీ కట్టుబడి ఉంది. ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, మంచి పాలన కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. మహారాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, వారి విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా సేవ చేయడానికి బీజేపీ కట్టుబడి ఉందని పునరుద్ఘాటిస్తోందన్నారు..

## బీజేపీకి బీ-టీమ్ విమర్శలపై అసదుద్దీన్ ఓవైసీ స్ట్రాంగ్ రిప్లై..

ముంబై: మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో ఏఐఎంఐఎం సంచలన విజయాలను నమోదు చేసుకుంది. ఔరంగాబాద్, ముంబై, నాగ్‌పూర్ వంటి నగరాల్లో తన ఉనికిని చాటింది. మొత్తంగా 125 మంది ఎంఐఎం కార్పొరేటర్లుగా గెలిచారు. అయితే, ఈ విజయంపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ హర్షం వ్యక్తం చేశారు. తమ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలు ఆత్మపరిశీలిన చేసుకోవాలని ప్రతిపక్షాలకు ఓవైసీ హితవు పలికారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎంఐఎం పార్టీ సిద్ధమవుతోందని, ఆసక్తి ఉన్న అభ్యర్థుల పేర్లను పార్టీ ఇప్పటికే కోరిందని అన్నారు. " ఇప్పుడు మమ్మల్ని (బీజేపీకి బీ టీమ్) అని దూషించే పార్టీలు తమ గురించి ఆలోచించుకోవాలి. విజయానికి చాలా కారణాలు ఉంటాయి. ఓటమికి ఇలాంటివి ఉండవు. మేమెందుకు గెలిచాం, వారు ఎందుకు ఓడిపోయారు వారే చెప్పాలి" అని ఓవైసీ అన్నారు.



# విద్యతోనే సమాజంలో గౌరవం

● పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదు ● నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదు
● ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలి ● 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చు
● నాటి సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం ● దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మాణం
● గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ● భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
● పాలమూరు జిల్లాలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్ : బూర్గుల రామకృష్ణారావు తర్వాత మహబూబ్‌నగర్ జిల్లా బిడ్డకు సీఎం పదవి దక్కిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో రేవంత్ రెడ్డి పర్యటించారు. జడ్చర్లలో పలు అభివృద్ధి పనులకు సీఎం, మంత్రులు శంకుస్థాపన చేశారు. జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి భూమి పూజ చేసిన సీఎం, మహబూబ్‌నగర్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, మంత్రి దామోదర రాజనరసింహ, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు.

ప్రభుత్వం వద్ద భూమి లేదు : తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని రేవంత్ రెడ్డి దశాబ్దాల క్రితం కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టులే ఇప్పటికీ మనకు జీవనాధారమని తెలిపారు. తాను కూడా సాగునీటి ప్రాజెక్టులు, విద్యా సంస్థలకే ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదని, పీవీ నరసింహారావు ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను పేదలకు పంచిందని పేర్కొన్నారు. ఇప్పుడు పేదలకు భూమి పంచేందుకు కూడా ప్రభుత్వం వద్ద భూమి లేదన్న రేవంత్ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం వద్ద భూమి లేదని స్పష్టం చేశారు. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన వారికి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థికసాయం చేస్తోందని గుర్తు చేశారు.

ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది : మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ ఉందన్న సీఎం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లి తట్ట పని, మట్టి పని చేసిన వాళ్లు పాలమూరు బిడ్డలని తెలిపారు. దేశంలో అత్యంత వెనకబడిన మండలం జిల్లాలోని గట్టు మండలమని, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్టు కూడా సాధించలేదని ఆరోపించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారని అన్నారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 వేల కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ ప్రాజెక్టు పూర్తి చేయలేదని, ఉద్ధండాపూర్ జలాశయం భూనిర్వాసితులకు నిధులు చెల్లించలేదని, సంగంబండ వద్ద బండ పగలగొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

ఎవరూ శత్రువులు లేరు : ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు తెచ్చేందుకే ప్రధాని మోదీని కలుస్తున్నానన్న రేవంత్ రెడ్డి ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తామని, తర్వాత ప్రజల కోసం కలిసి పని చేస్తామని వెల్లడించారు. తనకు ఎవరూ శత్రువులు లేరని, రాజకీయ ప్రత్యర్థులను ఎన్నికల్లోనే ఓడించానని, ఎన్నికల తర్వాత తనకు ఎవరి మీద కోపం లేదని, శత్రుత్వం లేదని, పేదరికం, నిరక్ష్యరాస్యత మాత్రమే మనకు శత్రువులుగా భావిస్తామని తెలిపారు.

మూడేళ్లకే కూలింది : గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన చివరి జీవో నారాయణపేట- మక్తల్ - కొడంగల్ ఎత్తిపోతల పథకమని, నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారని అన్నారు. గతంలో పాలమూరు జిల్లాలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదని, మాజీ సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలెవరినీ తన ఫామ్‌హౌస్‌లోకి రానీయలేదని విమర్శించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత తనదని, పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత తనదని స్పష్టం చేశారు.


మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈసారి ప్రజలు తరిమికొడతారని, పదేళ్లలో రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని, కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారని అది మూడేళ్లకే కూలిందని విమర్శించారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఇవాళ 3.50 కోట్ల మంది పేదలకు రేషన్‌కార్డుపై సన్నబియ్యం ఇస్తున్నామని, మహిళలకు పంపిణీ చేసిన బతుకమ్మ చీరల్లో కూడా కమీషన్లు తిన్నారని తెలిపారు. సూరత్ నుంచి కిలోల చొప్పున చవక చీరలు తెచ్చి నేత చీరలు అని మోసం చేశారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదని, అద్దె బస్సులకు యజమానులుగా చేశామని అన్నారు. మహిళలు పెట్రోల్ బంకులు పెట్టుకుంటే భూమి కూడా ఇస్తున్నామని వివరించారు.

## దేశానికి ప్రధాని... గ్రామానికి సర్పంచ్ ఒక్కటే

అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తాం, నిధులు తెస్తాం, అనుమతులు తెస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రాల అభివృద్ధి కోసం దేశానికి ప్రధాని ఎంత ముఖ్యమో గ్రామాల అభివృద్ధి కూడా సర్పంచ్ అంతే ముఖ్యము అని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణతో కలిసి ఐఐయం ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. అదికూడా మహబూబ్‌నగర్‌లోనే ఏర్పాటు అయ్యేల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సభలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిట శ్రీహరి, మహమ్మద్ అజహరోద్దిన్, ఎంపిలు డికె అరుణ, డా॥ మల్లురవి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి ఎపి జితేందర్‌రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా॥ చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.








మున్సిపల్, కార్పొరేషన్లకు

## త్వరలోనే షెడ్యూల్ విడుదల

● రిజర్వేషన్లు ఖరారు.. ఎన్నికల కమిషన్‌కు అందజేయనున్న సర్కార్
● తెలంగాణలో 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలు




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. శనివారం మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. నేడు లేదా రేపు రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సిద్ధంగా ఉంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ-1, ఎస్టీ-1, బీసీ-3, ఒకటి జనరల్‌కు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ-17, ఎస్టీ-5, బీసీ-38, జనరల్-61 కేటాయించడం జరిగింది.

**కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు...**

జీహెచ్ఎంసీ - మహిళ (జనరల్)
కొత్తగూడెం కార్పొరేషన్-ఎస్టీ (జనరల్)
రామగుండం కార్పొరేషన్-ఎస్సీ (జనరల్)
మహబూబ్‌నగర్ కార్పొరేషన్-బీసీ మహిళ
మంచిర్యాల కార్పొరేషన్-బీసీ (జనరల్)
కరీంనగర్ కార్పొరేషన్ - బీసీ (జనరల్)
ఖమ్మం కార్పొరేషన్- మహిళ (జనరల్)
నిజామాబాద్ కార్పొరేషన్- మహిళ (జనరల్)
వరంగల్ కార్పొరేషన్-మహిళ (జనరల్)
నల్లగొండ కార్పొరేషన్-మహిళ (జనరల్)

## ముగ్గురు ఎమ్మెల్యేల తీర్పుపై ఇంకా సస్పెన్స్

● ఇంకా పెండింగ్‌లో ముగ్గురు ఎమ్మెల్యేల పిటిషన్లు
● రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు
● ముగ్గురిపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని ఉత్కంఠ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ స్పీకర్ ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు..? సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎలాంటి అడుగులు వెయ్యబోతున్నారు? స్పీకర్ ముందున్న కార్యాచరణ ఏంటి? తెలంగాణలో పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలలో ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఇప్పటివరకు నిర్ణయాన్ని ప్రకటించేశారు స్పీకర్. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ల అనర్హత పిటిషన్లపై నిర్ణయం ప్రస్తుతం పెండింగ్లో ఉంది. అనర్హత పిటిషన్ ల పై..బీఆర్ఎస్ ఇప్పటికే సుప్రీంకోర్టు కి వెళ్ళింది. స్పీకర్ పై సుప్రీంకోర్టు కొన్ని సందర్భాల్లో సీరియస్ గా రియాక్ట్ అయ్యింది. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యే ల అనర్హత పిటిషన్ ల పై నిర్ణయం తీసుకున్నట్టు సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లిన స్పీకర్.ఇంకా ముగ్గురు పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఐతేరెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలనొ సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కాగా..ముగ్గురు ఎమ్మెల్యే ల పిటిషన్ లపై ఇంకా నిర్ణయం పెండింగ్ లో ఉంది. వీటిపై వీలైనంత త్వరగా తేల్చాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ భావిస్తున్నట్టు సమాచారం. కడియం శ్రీహరి..దానం నాగేందర్ లు ఇప్పటికే స్పీకర్ కి ఇచ్చిన నోటీసులకు రిప్లై ఇచ్చారు. అయితేవిచారణ జరపాల్సి ఉంది. ఇద్దరి పిటిషన్లపై త్వరలోనే నోటీసు ఇచ్చి విచారణ కి పిలిచే అవకాశం ఉంది. అటు బీఆర్ఎస్‌ఇటు ఎమ్మెల్యేలకు నోటీసులిచ్చి విచారణ తేదీని నిర్ణయించబోతున్నారు. విచారణ తర్వాత ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. మిగిలిన ఎమ్మెల్యేల మాదిరిగా కాకుండా దానం నాగేందర్, కడియం శ్రీహరిల పిటిషన్లపై ఆధారాలను బలంగా ప్రదర్శించేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. కాంగ్రెస్ బీఫామ్ పై సికింద్రాబాద్ నియోజకవర్గ నుంచి దానం నాగేందర్ పోటీ చేశారు. ఇది దానంకు మిగిలిన ఎమ్మెల్యేల మాదిరిగా బీఆర్ఎస్ లోనే ఉన్నారని చెప్పేందుకు కొంత అవకాశం తక్కువ. కడియం శ్రీహరి కూతురు కావ్య వరంగల్ ఎంపీగా పోటీ చేసినప్పుడు కాంగ్రెస్‌కు ఓటేయాలని ప్రచారం చేశారు. కాబట్టి దీనిపై ఎలాంటి ఆధారాలను బీఆర్ఎస్ అందిస్తుంది అనేది చూడాలి. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పిటిషన్‌పై విచారణ ముగిసింది. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలపై ఒకేసారి నిర్ణయం ప్రకటిస్తారా .? లేదంటే సంజయ్ ది ముందే ప్రకటిస్తారా అనేది ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.

# క్రీడలను ప్రోత్సహిస్తాం

● తెలంగాణ క్రీడల్లో ముందుండాలి ● ప్రభుత్వం గుర్తించిన భూములను క్రీడా మైదానాలుగా వినియోగించాల్సిన అవసరం ఉంది
● హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ క్రీడల్లో ముందుండాలంటే ప్రభుత్వం గుర్తించిన భూములను క్రీడా మైదానాలుగా వినియోగించాల్సిన అవసరం ఉందని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో క్రికెట్ గ్రౌండ్‌కు భూమి కేటాయిస్తున్నామని తెలిపారు. శనివారం జింఖానా గ్రౌండ్స్‌లో కాకా వెంకటస్వామి మెమోరియల్ టీ20 టోర్నమెంట్ ముగింపు సభ జరిగింది. ఈ సందర్భంగా ఫైనల్స్ విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ గతేడాది డిసెంబర్ 22న మహబూబ్‌నగర్‌లో ప్రారంభమైందని, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మ్యాచ్‌లు నిర్వహించామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో మ్యాచ్ జరిగినప్పుడు తాను స్వయంగా పాల్గొనడం జరిగిందన్నారు. ఈ టోర్నమెంట్‌లో దాదాపు 500 మంది క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ద్వారా మెరుగైన శిక్షణ అందించి, వారు దేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి మార్గదర్శకత్వం చేసిన కాకా వెంకటస్వామి గారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. అలాగే వివేక్ వెంకట్ స్వామి క్రీడలకు స్పాన్సర్‌షిప్ అందిస్తూ యువతను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రశంసించారు. తమ జిల్లాల్లో చొక్కరావు, సత్యనారాయణ, వెంకటస్వామి గార్లు గురువులుగా ఉన్నారని మంత్రి గుర్తు చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం కొత్త స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన చోట్ల క్రీడా స్థలాల కోసం ప్రభుత్వ భూములు కేటాయించేలా రెవెన్యూ శాఖ మంత్రి చొరవ తీసుకోవాలని కోరారు. తెలంగాణ క్రీడల్లో ముందుండాలంటే ప్రభుత్వం గుర్తించిన భూములను క్రీడా మైదానాలుగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో క్రికెట్ గ్రౌండ్‌కు భూమి కేటాయిస్తున్నామని, అక్కడ స్టేడియం నిర్మాణ బాధ్యత హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌దే అని స్పష్టం చేశారు. హుస్నాబాద్ క్రికెట్ స్టేడియానికి సంబంధించిన భూమి సేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు.

త్వరలోనే జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకట్ స్వామి ఆధ్వర్యంలో స్టేడియం స్థల సందర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## రియల్ ఎస్టేట్ రంగంలో..
## పర్యావరణ పరిరక్షణలో కొత్త మార్పులకు నాంది

● చెరువులు-నాళాల పరిరక్షణకు నూతన టీడీఆర్ ● భూ యజమానులకు 200% నుంచి 400% వరకు భారీ లాభం ● రియల్ ఎస్టేట్ బిల్డర్లు కోసం టీడీఆర్ తప్పనిసరి
● వరదల నివారణతో పాటు పర్యావరణ లాభాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన దిశగా ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుంది. ముఖ్యంగా హైదరాబాద్ లో చెరువులు, నాళాల అభివృద్ధి పనులకు భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారుతున్న తరుణంలో, మున్సిపల్ పరిపాలన , పట్టణాభివృద్ధి (ఎంఎయుడి) శాఖ వినూత్నమైన టిడిఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ నూతన విధానం ప్రకారం, నగరంలోని చెరువులు , నాళాల పరిరక్షణ కోసం తమ పట్టా భూములను వదులుకునే వారికి ప్రభుత్వం భారీ స్థాయిలో పరిహారాన్ని ఆఫర్ చేస్తోంది. చెరువుల ఎఫ్.టి.ఎల్ (ఎఫ్‌టిఎల్) పరిధిలో భూమి కోల్పోయిన వారికి 200 శాతం, బఫర్ జోన్ పరిధిలో భూమి ఇచ్చే వారికి 300 శాతం, బఫర్ జోన్ వెలుపల లేదా నాళాల వెడల్పు పెంపు కోసం భూమి అప్పగించే వారికి ఏకంగా 400 శాతం టిడిఆర్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రక్రియలో పారదర్శకతను పాటిస్తూ, కేవలం సరైన రెవెన్యూ పత్రాలు , యాజమాన్య హక్కులు ఉన్న వారికి మాత్రమే ఈ ప్రయోజనం కల్పిస్తారు.




## రోహిత్ వేముల చట్టం తేవాలి

దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి రోహిత్ వేముల చట్టాన్ని తెలంగాణ అసెంబ్లీలో తక్షణం చేయాలని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ . మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జే.ఎన్ .రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం రోహిత్ వేముల 11వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్మరణ నివాళి కార్యక్రమం నిర్వహించా. ఈ సందర్భంగా రోహిత్ వేముల చక్రవర్తి చిత్రపటానికి పార్టీ మరియు మాల మహానాడు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో స్కాలర్ పరిశోధన విద్యార్థి రోహిత్ వేముల దళిత బహుజన విద్యార్థిల సమస్యలు పరిష్కారం కోసం రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షత అంచవేతలకు వ్యతిరేకంగా డాక్టర్ బి అంబేద్కర్ ఆలోచన విధానం లో వినిపించినందుకే ఆర్ఎస్ఎస్. బిజెపి .ఏబీవీపీ .వంటి కాషాయ మాఫియా ఆధిపత్య వర్గం చేసిన వేధింపుల వల్ల కుల అనిచివేత తీవ్రం చేయడం వల్ల రోహిత్ వేముల మరణించాడు అన్నారు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రచారాన్ని చేస్తున్నందుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కేంద్రంగా దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించినందుకే రోహిత్ బలైపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు నేటికీ రోహిత్ వేముల తల్లి రాధమ్మకు న్యాయం జరగలేదన్నారు రాజ్యాంగ పరిరక్షణ కోసం రోహిత్ చేసిన పోరాటం దేశవ్యాప్తంగా సంచలనం అయిందన్నారు రోహిత్ వేముల టార్గెట్ చేసి కాషాయం క్రిమినల్ ముఠా చేసిన తీవ్రమైన వేధింపుల రోహిత్ మరణం చెందిందన్నాడు ఇది వ్యవస్థీకృత రాజ్యం చేసిన హత్య అన్నారు హెచ్ సి యు సందర్శించిన కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం విశ్వవిద్యాలయాల్లో విద్యాసంస్థల్లో కుల వివక్షతకు వ్యతిరేకంగా కుల నిర్మూలన కోసం రోహిత్ వేముల పేరుతో ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావలసిన బాధ్యత రాహుల్ గాంధీ దేనిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు .రోహిత్ వేముల చేసిన త్యాగం ప్రధానంగా ఎస్సి, ఎస్టీ బీసీ మైనారిటీ దళిత బహుజన సమాజాన్ని ఐక్యం చేయడం కోసమేనని నాయకులు ప్రకటించారు కాషాయం మాఫియా రాజ్యాన్ని రాజకీయంలో ఓడించడమే మనం ఇచ్చే నిజమైన నివాళులని నాయకులు పాటించారు ఈ కార్యక్రమంలో ఐ హెచ్ ఆర్ సి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి ఎల్ రాజు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ హేమంత్ కుమార్ హై కోర్ట్ అడ్వకేట్ మద్దెల రాయప్ప నాయకులు దేవేందర్ సాకేటి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల సాధనకు సహకరిస్తా


టీఎన్జీవో కేంద్ర సంఘం డైరీ ఆవిష్కరణలో సీఎస్ రామకృష్ణ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉద్యోగుల సమస్యల సాధన కోసం నా వంతు సహకారం అందిస్తానని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ప్రభుత్వ ఉద్యోగులకు తెలిపారు. టీఎన్జీవో కేంద్ర సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, ఎస్.ఏం హుస్సేనీ ముజీబ్ ల ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల సాధనలో టీఎన్జీవో సంఘం గత ఎనిమిది దశాబ్దాలు ఎనలేని కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లే బాధ్యత ఉద్యోగులదే నని, ఉద్యోగులు ప్రభుత్వం వేరు వేరు కాదని, సమస్యలు ఉన్నంత వరకు సంఘాలు ఉంటాయని, చిన్న స్థాయిలో పనిచేసే ఉద్యోగి హక్కులకోసం పోరాడే స్వభావం టీఎన్జీవో సంఘానికి ఉన్నదని సీఎస్ పేర్కొన్నారు. మా నాన్న కూడా రైల్వే ఉద్యోగిగా ఎప్పుడూ రైల్వే కార్డు ను జేబులో పెట్టుకుని తిరిగేవారని, సమస్యలను పరిష్కరించుకోవడానికి మీ వెంట ఉంటానని అంశాలవారిగా ఒక్కక్క సమస్యను పరిష్కరించుకుందామని భవిష్యత్ లో అన్ని విధాలుగా మంచి జరగాలని కోరుకుంటూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల క్రమశిక్షణ తో కూడిన భాగస్వామ్యంతోనే జరుగుతుందని మీకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. అంతకు ముందు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, ఎస్.ఏం హుస్సనీ ముజీభ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యలైన పీఆర్సీ, పెండింగ్ డీఏ ల విడుదల, పెండింగ్ బిల్లుల మంజూరు, పాత పెన్షన్ విధానం అమలు, హెల్త్ కార్డ్స్ మంజూరు తదితర డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద గౌరవ ముఖ్యమంత్రి, సీ.ఎస్ గారి మీద ఉందని క్రింది స్థాయిలో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, పోరాటాలకు పిలుపు ఇవ్వాలని మా మీద తీవ్ర వత్తిడి ఉందని కానీ ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని ప్రతి సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు వివరిస్తున్నారు కనుక దాదాపుగా రెండు ఏండ్లకు పైగా సమస్యలు పరిష్కారం కావడం లేదు కేవలం 3 పెండింగ్ డీఏ లు విడతల వారిగా ఇచ్చినప్పటికీ మళ్ళీ 5 పెండింగ్ డీఏ లు అయ్యాయి కనుక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యత తీసుకుని పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముత్యాల సత్యనారాయణ, నాల్గో తరగతి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి 33 జిల్లా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు కేంద్ర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం

● అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తెస్తాం ● బీఆర్ఎస్‌కు ఓటేస్తే గెలిచిన వాళ్లంతా మళ్లీ కాంగ్రెస్ గూటికే వెళతారు ● కరీంనగర్, నిజామాబాద్, భైంసా, నిర్మల్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో మజ్లిస్ దోస్తీ
● మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటాం ● బీజేపీ ప్రజలను నమ్ముకుని ఎన్నికల్లోకి వెళుతోంది
● కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం. అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని ఒప్పించి కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి బీజేపీ పాలిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేస్తాం.'అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ?ప్తి చేశారు. కేంద్రం నుండి వస్తున్న నిధులతోనే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నయాపైసా కూడా పట్టణ స్థానిక సంస్థల్లో ఖర్చు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి అని సవాల్ విసిరారు. సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో జరిగిన బిజెపి నాయకుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 'జై శ్రీరాం' అంటే కూడా భయపడుతోంది. జై శ్రీరాం బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. చెక్ చేసుకోవాలని ఎంపీ అరవింద్ అంటే గాంధీ భవన్ లో బీజేపీ సభ్యత్వాలపై ఆరా తీస్తున్నారట. ప్రజలంతా బీజేపీ కార్యకర్తలు, నాయకులను చూడగానే 'జై శ్రీరాం' అని అంటున్నారు. శ్రీరాం వారసులు బీజేపీ వాళ్లేనని జనమే గుర్తించారన్నారు. ఫిబ్రవరి 15లోపు ఎన్నికలు జరిగే అవకాశముంది. ఈనెల 28లోపు షెడ్యూల్ వెలువడే అవకాశముందని చర్చ జరుగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు లక్కీ హ్యాండ్. రాష్ట్రమంతా బీజేపీకి మంచి వాతావరణం ఉంది. గతంకంటే అధిక పంచాయతీ స్థానాలను గెలుచుకున్నాం. అర్బన్ లో బీజేపీకి పూర్తి అనుకూలంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ లేదు. ఎందుకంటే బీఆర్ఎస్ నుండి ఎవరు గెలిచినా మళ్లీ కాంగ్రెస్ లోకి వెళతారు. ఆ పార్టీ నుండి పోటీ చేయడానికి ఆసక్తి కూడా చూపడం లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ ఉండబోతోందన్నారు.

అభ్యర్థుల ఎంపికపై సర్వేలు నిర్వహించాలి. కార్యకర్తలు గెలిచే అవకాశమున్న చోట వాళ్లకు మాత్రమే టిక్కెట్ ఇవ్వాలి. కష్టపడితే గెలుస్తామనుకున్న చోట కూడా వాళ్లకే టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుందాం. ఇక ఏం చేసిన కార్యకర్త గెలిచే అవకాశం లేదని అనుకుంటే ఇతర పార్టీల్లో మంచి పేరున్న నాయకులను బీజేపీలోకి తీసుకుందాం. అంతిమంగా గెలుపే ప్రాతిపదికగా టిక్కెట్లు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ బీజేపీ లక్ష్యం. దేశంలో 3 రాష్ట్రాలకే కాంగ్రెస్ పరిమితమైంది. హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో బీజేపీ గెలుపు ఖాయమైంది. ఇక మిగిలింది తెలంగాణే. బెంగాల్, తమిళనాడు, అసోం ఎన్నికల తరువాత జాతీయ నాయకత్వం దృష్టి మొత్తం తెలంగాణ మీదే ఉండబోతోంది. 2028 ఎన్నికల్లో బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ఎన్నికల హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేందుకు రాష్ట్ర ప్రజలంతా రడీగా ఉన్నారు. ఇది గమనించే బీఆర్ఎస్ నేతలు గత కొద్దిరోజులుగా ఏదో పోరాటాలు చేస్తున్నట్లు డ్రామాలాడుతూ ఓట్లు దండుకోవాలని చూస్తోందన్నారు. కరీంనగర్, నిజామాబాద్, భైంసా, నిర్మల్ వంటి ప్రాంతాల్లో బీజేపీ గెలుస్తుందనే సర్వేలు చెబుతున్నాయి. కానీ డీలిమిటేషన్ పేరుతో ఓట్లను తారుమారు చేసి ఎంఐఎంకు ఎక్కువ సీట్లు వచ్చేలా కాంగ్రెస్ కుట్ర చేసింది. మజ్లిస్ పార్టీలో రెండు వర్గాలున్నాయి. ఒక వర్గం కాంగ్రెస్ తో, ఇంకో వర్గం బీఆర్ఎస్ తో కలిసి పనిచేస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో మజ్లిస్ కు 10, 12 సీట్లు వచ్చినా అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ సహకారంతో మేయర్ సీటును కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి. అదే సమయంలో ఆ పార్టీలకు డిప్యూటీ మేయర్ పదవి ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు. బీజేపీ మాత్రం ప్రజలనే నమ్ముకుని ఎన్నికలకు వెళుతోంది. టిక్కెట్లు రానివారు బాధపడొద్దు. వాళ్లకు పార్టీ పదవులతోపాటు అవసరమైతే నామినేటెడ్ పదవులిస్తాం. కలిసి కట్టుగా పనిచేసి మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండాను ఎగరేద్దాం అని భీమా వ్యక్తం చేశారు.





# సమ్మక్క-సారలమ్మ
# మహా జాతర

## భారీ ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం

## క్షేత్ర స్థాయిలో ప్రతి విభాగం పనితీరును సమీక్షిస్తున్న మంత్రులు

**ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహా జాతర 2026, జనవరి 28 నుంచి ప్రారంభం కానుంది. జనవరి 31 వరకు సాగనుంది. సీఎం రేవంత్ రెడ్డి జాతరను ప్రారంభించనున్నారు. వన దేవతలను దర్శించుకునేందుకు దేశ నలుమూలల భక్తులు పెద్ద ఎత్తున తరలి రానున్నారు. ప్రభుత్వం ఇప్పటికే జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మహాజాతను విజయవంతం చేయడానికి మొత్తం 21 శాఖలకు చెందిన 42, వేల 27 మంది అధికారులు, సిబ్బంది మేడారం తో పాటు పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించనుండగా వీరికి తోడుగా 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా తమ సేవలు అందించనున్నారు. భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు. ఒక్కో జోన్ కు జిల్లా స్థాయి అధికారి బాధ్యులుగా విధులు నిర్వహించనుండగా ఒక్కో సెక్టార్ కు మండల స్థాయి అధికారి భాధ్యతలు నిర్వర్తిస్తారు. ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం, శివరాం సాగర్, నర్లాపూర్, పడిగాపూర్ ఇతర కీలక ప్రాంతాలను కమాన్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే....**

మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర--2026కు తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. కోట్లాది భక్తులు తల్లుల దర్శనానికి వచ్చే ఈ మహా పర్వంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఈ ఏర్పాట్లన్నింటిపై నిత్యం ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర మంత్రులు, అధికార యంత్రాంగం మేడారంలోనే బస చేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని పరిశీలిస్తు న్నారు. భక్తుల సౌకర్యార్థం, సుభిక్ష దర్శనం ప్రథమ ప్రాధాన్యతగా మారింది. ఈ సారి సుమారు మూడు కోట్ల మంది భక్తులు వస్తారనే అంచనాతో, ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు కలిసి సమగ్ర ప్రణాళికతో పని చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతర కోసం మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది, మేడారం పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించనున్నారు. వీరికి అదనంగా 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా తమ సేవలు అందించనున్నారు.

### 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు

మొబైల్ నెట్ వర్క్ కి ఎలాంటి అంతరాయం కలగకుండా 27 శాశ్వత టవర్లతో పాటు తాత్కాలిక పద్ధతిలో 33 మొబైల్ టవర్లను, 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు. ఒక్కో జోన్ కు జిల్లా స్థాయి అధికారి ఇంచార్జ్ గా



### ఆరోగ్య సేవల కోసం



జాతర సమయంలో ఆరోగ్య సేవల కోసం మొత్తం 5,192 మంది వైద్య సిబ్బందిని నియమించారు. భక్తులకు సేవలందించేందుకు 30 అంబులెన్సులు, 40 బైక్ అంబులెన్సులు, 50 పడకల ప్రధాన ఆసుపత్రి, రోజుకు 30 మెడికల్ క్యాంపులు పనిచేస్తాయి. జంపన్నవాగులో ప్రమాదాలను నివారించేందుకు 210 మంది గజ ఈతగాళ్లు, 12 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బంది, 100 ాణ=ఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు 15 ఫైర్ బ్రిగేడ్ వాహనాలు, 268 మంది ఫైర్ ఫైటర్లు సిద్ధంగా ఉన్నారు.

వ్యవహరిస్తారు. ఒక్కో సెక్టార్ కు మండల స్థాయి అధికారి భాధ్యతలు నిర్వర్తిస్తారు. ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం, శివరాం సాగర్, నర్లాపూర్, పడిగాపూర్ వంటి అన్ని కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, అత్యవసర స్పందన బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.
భక్తుల రాకపోకల్లో ఇబ్బందులు రాకుండా మొత్తం 525 చోట్ల రహదారి సమస్యలను గుర్తించి పరిష్కరించారు. జాతరకు ఉపయోగపడే కొత్త రోడ్లు, మరమ్మత్తులు, కల్వర్టులతో రవాణా వ్యవస్థను బలోపేతం చేశారు. వాహనాల



రద్దీ తగ్గించేందుకు అటవీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 1,418 ఎకరాల విస్తీర్ణంలో 42 పార్కింగ్ ప్రాంతాలు సిద్ధం చేశారు.
తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా నిరంతం తాగు నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 5,482 తాగు నీటి నల్లాలు ఏర్పాటు చేసి భక్తులకు శుద్ధమైన నీటిని అందిస్తున్నారు. జంపన్నవాగులో పవిత్ర స్నానాలు చేసే భక్తుల కోస 119 డ్రెస్సింగ్ రూములు ఏర్పాటు చేయడంతో పాటు నీటి పరిశుభ్రత కోసం ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయనున్నారు. 285 బ్లాకుల్లో 5700 టాయిలెట్లను సిద్ధం చేశారు. వీటికి అధనంగా మొబైల్ టాయిలెట్స్ ను అందుబాటులోకి తేనున్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం 5 వేల మంది సిబ్బందిని, 150 ట్యాంకర్లు, 100 ట్రాక్టర్లు, 18 స్వీపింగ్ మిషిన్లు, 12 జేసీబీ, 40 స్వచ్ఛ ఆటోలు, 16 డోజర్లను రంగంలోకి దింపారు. జాతర ప్రాంతంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా టీజీఎన్పీడీసీఎల్ ద్వారా 196 ట్రాన్స్‌ఫార్మర్లు, 911 విద్యుత్ స్తంభాలు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా 350 మంది సిబ్బందిని నియమించారు.

### ఆలయాలు, ప్రధాన మార్గాలు,

పార్కింగ్ ప్రాంతాల్లో వేల సంఖ్యలో హై పవర్ లైట్లు వెలుగులు పంచుతుండగా, అత్యవసర పరిస్థితుల కోసం 28 డీజిల్ జనరేటర్లు బ్యాకప్‌గా సిద్ధంగా ఉన్నాయి. భక్తులు సులభంగా మేడారానికి చేరుకునేందుకు టీజీఆర్టీసీ ఈసారి 4000 బస్సులను వినియోగంలోకి తెచ్చి 51,000 ట్రిప్పులు నిర్వహిస్తోంది. ప్రత్యేక బస్టాండ్లు, ప్రత్యేక రూట్లతో రవాణా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహిస్తున్నారు. జాతర కోసం 10441 మంది ఆర్టీసీ సిబ్బంది సేవలందించనున్నారు. గంటకు 15 బస్సులు ప్రయాణించేలా ప్లాన్ చేస్తున్నారు.
అటవీ శాఖ ద్వారా పార్కింగ్, రోడ్లతో పాటు పర్యావరణ సంరక్షణ చేపడుతుండగా, ఐటిడీఏ ఆధ్వర్యంలో గిరిజనులకు కొబ్బరి కాయ, బెల్లం, ఇతర వ్యాపారాల కోసం లైసెన్సులు ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారు. మొత్తంగా మేడారం మహాజాతర--2026ను ప్రపంచ స్థాయిలో నిర్వహించాలనే లక్ష్యంతో, అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు త్వరితగతిన తల్లుల దర్శనం, సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోంది.

### 28న గద్దెకు సారలమ్మ రాక :

2026 లో జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28 న కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజులను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు. రెండవ రోజున 29-01-2026 సమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గద్దెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు.

**నరేష్ గౌడ్ - తెలంగాణ బ్యూరో ప్రతినిధి**

మేడారం మహా జాతర కు భారీ ఏర్పాట్లు ఇలా..
భక్తుల అంచనా: సుమారు 3 కోట్లు
- విధుల్లో సిబ్బంది: 21 శాఖలు, 42,027 మంది
- ఆదివాసీ వాలంటీర్లు: 2,000 మంది
పరిపాలనా విభజన: 8 జోన్లు, 42 సెక్టర్లు

**కమ్యూనికేషన్-- టెక్నాలజీ**
- శాశ్వత మొబైల్ టవర్లు: 27
- తాత్కాలిక మొబైల్ టవర్లు: 33
- వీహెచ్ఎఫ్ సెట్లు: 450

**రవాణా - పార్కింగ్**
- పార్కింగ్ స్థలాలు: 42
- మొత్తం విస్తీర్ణం: 1,418 ఎకరాలు
- టీజీఎస్ఆర్టీసీ బస్సులు: 4,000
- మొత్తం ట్రిప్పులు: 51,000
- ఆర్టీసీ సిబ్బంది: 10,441

**తాగునీరు డ్రెస్సింగ్ రూములు**
- తాగునీటి నల్లాలు: 5,482
- జంపన్నవాగు వద్ద డ్రెస్సింగ్ రూములు: 119

**పారిశుధ్యం**
- బ్లాకులు: 285
- టాయిలెట్లు: 5,700
- పారిశుధ్య సిబ్బంది: 5,000
- ట్యాంకర్లు: 150
- ట్రాక్టర్లు: 100
- స్వీపింగ్ మెషిన్లు: 18
- జేసీబీ లు: 12
- స్వచ్ఛ ఆటోలు: 40
- డోజర్లు: 16

**విద్యుత్ - లైటింగ్**
- ట్రాన్స్‌ఫార్మర్లు: 196
- విద్యుత్ స్తంభాలు: 911
- విద్యుత్ లైన్లు: 65.75 కి.మీ
- విద్యుత్ సిబ్బంది: 350
- డీజిల్ జనరేటర్లు (బ్యాకప్): 28

**వైద్యం**
- వైద్య సిబ్బంది: 5,192
- అంబులెన్సులు: 30
- బైక్ అంబులెన్సులు: 40
- ప్రధాన ఆసుపత్రి: 50 పడకలు
- రోజుకు మెడికల్ క్యాంపులు: 30

**జంపన్నవాగు భద్రత**
- గజ ఈతగాళ్లు: 210
- సింగరేణి రెస్క్యూ: 12

**అగ్నిమాపక సిబ్బంది**
- ఫైర్ బ్రిగేడ్ వాహనాలు: 15
- ఫైర్ ఫైటర్లు: 268

## అత్యాధునిక వసతులతో మీడియా సెంటర్



మేడారం మహా జాతర విశేషాలను దేశ విదేశీ భక్తులకు అనుక్షణం, ఎప్పటికప్పుడు అందించుటకు ప్రింట్, ఎలక్ట్రానిక్, ఇతర ప్రచార, ప్రసార మాద్యమాల సౌకర్యార్థం రాష్ట సమాచార పౌర సంబంధాల శాఖచే అమ్మవార్ల గద్దెల పక్కన ఉన్న టీటీడీ కళ్యాణ మండపంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయనైనది. ఇక్కడ మీడియా సెంటర్ నుండి, ఫోటోలు, వీడియోలు మరియు వార్తలు నేరుగా పంపించుకొనే ఏర్పాటు చేయడం జరిగింది.

**మేడారం మీడియా సెంటర్ లో కల్పించిన వసతులు :** 100o100 ఎంపీబీఎస్ సామర్థ్యం కలిగిన ఇంటర్నెట్ సదుపాయం. 20 హై కన్ఫిగేషన్ కంప్యూటర్లు. జిరాక్స్ మిషన్, ఫ్యాక్స్, ప్రింటర్లు , ల్యాండ్ ఫోన్ సౌకర్యంతో పాటు, భోజన వసతి కూడా కల్పించడం జరిగింది.



# టాస్ వద్ద షేక్‌హ్యాండ్ లేదు

**అండర్ 19 వరల్డ్ కప్ భారత్ x బంగ్లాదేశ్ మ్యాచ్ - నో షేక్హ్యాండ్ పాలసీని కంటిన్యూ చేసిన యంగ్ టీమ్ ఇండియా**



**ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్ అండర్-19 ప్రపంచ కప్ :** అండర్ 19 వరల్డ్కప్లో భాగంగా బులవాయో వేదికగా భారత్ - బంగ్లాదేశ్ యువ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్లో టాస్ ఓడిన టీమ్ఇండియా తొలుత బ్యాటింగ్కు దిగింది. అయితే అంతకుముందు మైదానంలో అసక్తికర సంఘటన జరిగింది. టాస్ సమయంలో భారత్ కెప్టెన్ ఆయుశ్ మాత్రే, బంగ్లాదేశ్ సారథికి షేక్హ్యాండ్ ఇవ్వలేదు! ప్రస్తుతం క్రీడావర్గాల్లో హాట్టాపిక్గా మారింది.

**నో షేక్హ్యాండ్ :** ప్రస్తుతం భారత్- బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బంగ్లాలో హిందువులపై దాడుల నేపథ్యంలో ఆ దేశంలో దౌత్య సంబంధాలు దెబ్బ తిన్నాయి. ఈ కాంట్రవర్సీ క్రికెట్దాకా వచ్చింది. దీంతో ఇరుదేశాల మధ్య వివాదం రోజురోజుకూ ముదురుతోంది. ఈ క్రమంలో తాజా మ్యాచ్లో టాస్ సమయంలో బంగ్లా కెప్టెన్ జవేద్ అబ్రార్తో టీమ్ఇండియా కెప్టెన్ ఆయుశ్ మాత్రే షేక్హ్యాండ్ ఇవ్వలేదు. దీంతో ఇది క్రీడావర్గాల్లో హాట్టాపిక్గా మారింది. అయితే దీనిపై అటు బంగ్లాగానీ, భారత్గానీ అధికారికంగా స్పందించలేదు.

**ఇదే కారణం! :** బంగ్లాలో హిందువులపై దాడుల నేపథ్యంలో ఆ దేశ పేస్ బౌలర్ ముస్తాఫిజుర్ను బీసీసీఐ ఐపీఎల్ నుంచి తప్పించింది. బోర్డు ఆదేశాల మేరకు వేలంలో ముస్తాఫిజుర్ను కొనుగోలు చేసిన కోల్కతా ఫ్రాంచైజీ అతడిని జట్టులోంచి రిలీజ్ చేసింది. దీంతో ప్రతి చర్యగా వచ్చే నెలలో భారత్ వేదికగా జరగనున్న టీ20 వరల్డ్కప్లో ఆడేందుకు బంగ్లాదేశ్ జట్టును ఇక్కడికి పంపేందుకు బీసీబీ నిరాకరిస్తోంది. భారత్లో కాకుండా శ్రీలంకలో తమ మ్యాచ్లు ఆడేలా రీ షెడ్యూల్ చేయాలని ఇటీవల ఐసీసీకి విజ్ఞప్తి చేసింది. దీనిపై సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది. అయితే ఈ వ్యవహారంపై ఐసీసీ ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**అప్పుడు పాకిస్థాన్తో! :** గతేడాది పహల్గామ్ ఉగ్రగాడికి నిరసనగా ఆసియా కప్లో భారత సీనియర్ క్రికెటర్లు పాకిస్థాన్తో కరచాలనం చేయలేదు. ఆ టోర్నీలో పాక్తో మూడుసార్లు భారత్ తలపడగా, మూడుసార్లు కూడా మన ప్లేయర్లు దాయాది జట్టు ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. ఫైనల్లో నెగ్గిన తర్వాత కూడా పాకిస్థాన్కు చెందిన మోసిన్ నఖ్వీ చేతిలమీదుగా ట్రోఫీని అందుకునేందుకు టీమ్ఇండియా నిరాకరించింది. దీంతో నఖ్వీ ఈ ట్రోఫీని తనతోపాటు తీసుకెళ్లాడు. ఆ ట్రోఫీ ఇంకా భారత్కు అందలేదు. ప్రస్తుతం దీనిపై కూడా కాంట్రవర్సీ నడుస్తోంది.

**అమ్మాయిలు కూడా! :** 2025 మహిళల వన్డే వరల్డ్కప్లో భారత్- పాకిస్థాన్ మధ్య మ్యాచ్లోనూ ఇదే పునరావృతం అయ్యింది. పురుషుల క్రికెట్లోలాగే మహిళలు కూడా పాకిస్థాన్ క్రికెటర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. టాస్ సమయంలోగానీ, మ్యాచ్ ముగిసిన తర్వాతగానీ టీమ్ఇండియా ప్లేయర్లు పాకిస్థాన్ క్రీడాకారిణులతో కరచాలనం చేయలేదు. ఇదే పాలసీని ఇప్పుడు యువ భారత జట్టు కూడా కొనసాగించింది.

**భారత్ – 238ఆలౌట్ :** తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 48.4 ఓవర్లలో 238 పరుగులకు ఆలౌటైంది. వర్షం కారణంగా మ్యాచ్ను 49 ఓవర్లకు కుదించారు. అభిజ్ఞాన్ కుందు (80; 112 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు), వైభవ్ సూర్యవంశీ (72; 67 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు) రాణించారు.

కనిష్క్ చౌహాన్ (28) ఫర్వాలేదనిపించాడు. ఆయుష్ మాత్రే (6), వేదాంత్ త్రివేది (0) నిరాశపర్చడంతో ఆరంభంలోనే భారత్ 12 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. బంగ్లాదేశ్ బౌలర్లలో ఫహద్ 5, ఇక్బాల్ 2, హకీమ్ తమీమ్ 2, పావెజ్ జిబోన్ ఒక వికెట్ పడగొట్టారు.

### నిఇండోర్ వన్డే

## వరల్డ్‌కప్ ఫైనల్ లాంటిదే



న్యూజిలాండ్తో ఆదివారం ఇండోర్ వేదికగా సిరీస్ డిసైడర్ మూడో వన్డేలో తాడో పేడో త్చేకోవడానికి భారత్ సిద్ధమైంది. ఈ మ్యాచ్లో ఎలాగైనా గెలిచి సిరీస్ను సొంతం చేసుకోవాలని టీమిండియా భావిస్తుంటే.. మరోవైపు కివీస్ కూడా భారత గడ్డపై మరోసారి చరిత్ర సృష్టించాలని పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక వ్యాఖ్య చేశాడు. ఈ సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్ను వరల్డ్కప్ ఫైనల్లా భావిస్తున్నామని సిరాజ్ చెప్పుకొచ్చాడు. కాగా ఈ సిరీస్లో రెండు జట్లు సమవుజ్జీలుగా ఉన్నాయి. గత పర్యటన మాదిరిగానే భారత జట్టుకు కివీస్ గట్టీ పోటీ ఇస్తుంది. అందుకే సిరాజ్ ఆఖరి వన్డేను ప్రపంచకప్ ఫైనల్తో పోల్చాడు.భారత్లో మాకు ఇటువంటి పరిస్థితు చాలా అరుదుగా ఎదురవుతుంటాయి. మొన్న సౌతాఫ్రికా, నేడు న్యూజిలాండ్. చివరి మ్యాచ్లో గెలిచి సిరీస్ను సొంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తాము. ఈ మ్యాచ్ మాకు దాదాపు ప్రపంచ కప్ ఫైనల్ లాంటిది. జట్టులోని సీనియర్లు యువ ఆటగాళ్లకు చాలా మద్దతుగా ఉన్నారు. వారు నుంచి మాకు సలహా, సూచన అందుతున్నాయి.దీంతో డ్రెసింగ్ రూమ్ వాతావరణం చాలా బాగుంది. మేము మొదటి మ్యాచ్ గెలిచాం. దురదృష్టవశాత్తూ రెండో వన్డేలో ఓడిపోయాం. కాబట్టి ఇప్పుడు మాపై కాస్త ఒత్తిడి ఉంది. రాజ్కోట్ వన్డేలో డారిల్ మిచెల్ అవుట్ చేసేందుకు అన్ని విధాలంగా ప్రయాత్నించాము. కానీ ఒక క్యాచ్ డ్రాప్ కావడం వల్ల మ్యాచ్ పరిస్థితి మారిపోయింది.అతడు స్పిన్ను ఎదుర్కొనే తీరు, సింగిల్స్ తీస్తూ బౌలర్లపై ఒత్తిడి పెంచే విధానం నిజంగా అద్భుతం. మా బౌలింగ్ గురుంచి ఎలాంటి ఆందోళన లేదు. జట్టులో ప్రతీ ఒక్కరు పాజిటివ్ మైండ్తో ఉన్నారు. సిరీస్ డిసైడర్లో తప్పక గ్రాముం అని సిరాజ్ ప్రీ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్లో పేర్కొన్నాడు. కాగా రెండో వన్డేలో 7 వికెట్ల తేడాతో భారత్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

# రోహిత్ తొలగింపుపై మళ్లీ రచ్చ

**గంభీర్ - అగార్కర్ జంటపై ఆరోపణ**



భారత క్రికెట్లో రోహిత్శర్మ వన్డే కెప్టెన్సీ తొలగింపు చర్చ మళ్లీ వేడెక్కాయి. మాజీ క్రికెటర్మనోజ్తివారి తాజాగా చేసిన వ్యాఖ్య ఈ వివాదాన్ని కొత్త మపు తిప్పాయి. తివారి ఆరోపణల ప్రకారం.. రోహిత్శర్మ వన్డే కెప్టెన్సీ కోల్పోవడానికి హెడ్కోచ్గౌతమ్గంభీర్, ప్రధాన సెలెక్టర్అజిత్ఆగార్కర్కారణం. అగార్కర్తీసుకున్న నిర్ణయంపై గంభీర్ప్రభావం చూపాడు. అగార్కర్బలమైన వ్యక్తిత్వం కలిగినవాడు. కానీ ఇలాంటి పెద్ద నిర్ణయా ఒంటరిగా తీసుకోలేడు. ఈ సమయంలోనే గంభీర్ప్రభావం చూపాడు. సాధారణంగానే ఇలాంటి కీలక నిర్ణయా తీసుకునే సమయంలో చీఫ్సెలెక్టర్కోచ్సూచన తీసుకుంటాడు. రోహిత్వన్డే కెప్టెన్సీ తొలగింపులో ఇదే జరిగింది. రోహిత్కు జరిగిన అన్యాయానికి గంభీర్, అగార్కర్బాధ్యత వహించాలి. రోహిత్ను తొలగించిన తీరు తనకు అభిమానిగా, మాజీ సహచరుడిగా చాలా బాధ పెట్టింది. అప్పుడే ఛాంపియన్స్ట్రోఫీని, అంతకుముందే టీ20 ప్రపంచకప్ గెలిచినకెప్టెన్ను ఇలా తొలగించడం సబబు కాదు. రోహిత్నుండి శుభ్మన్గిల్కి వన్డే కెప్టెన్సీ బదిలీ చేసే ప్రక్రియ సాఫీగా జరగాల్సింది. ప్రస్తుత న్యూజిలాండ్సిరీస్వరకు రోహిత్నుకెప్టెన్సీలో కొనసాగించి, ఆతర్వాత గిల్కి బాధ్యత అప్పగించాల్సింది. 2027 ప్రపంచకప్దృష్ట్యా రోహిత్భవిష్యత్తుపై అనుమానం వ్యక్తం చేయడం తగదని తివారి అభిప్రాయపడ్డాడు. తివారి చేసిన ఈ వ్యాఖ్యలతో గంభీర్- అగార్కర్జంటపై మళ్లీ దృష్టి పడింది. నాయకత్వ మార్పు ఎలా జరుగుతున్నాయి.. అవి సరైన రీతిలో కమ్యూనికేట్అవుతున్నాయా అనే ప్రశ్న ఉత్పన్నమయ్యాయి. ముఖ్యంగా రోహిత్శర్మ 2025లో ఛాంపియన్స్ట్రోఫీ గెలిపించిన కొన్ని నెలలకే కెప్టెన్సీ తొలగించబడ్డాడు. ఈ విషయంలో భారత క్రికెట్అభిమానుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. రోహిత్శర్మ వంటి విజయవంతమైన కెప్టెన్కు గౌరవప్రదంగా మార్చి ఉండాల్సిందనే వాదన బలపడుతుంది. గిల్నియామకం భవిష్యత్తుకు సంకేతం అయినప్పటికీ, రోహిత్ను తొలగించిన తీరు గౌరవప్రదంగా ఉండాల్సిందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

## నవీ ముంబైలో MI vs UP వారియర్స్

### క్రాంతి రెడ్డి అరంగేట్రం



మహిళల ప్రీమియర్ లీగ్-2026లో హైవోల్టేజ్ మ్యాచ్కు రంగం సిద్ధమైంది. ఈ టోర్నీలో భాగంగా నవీ ముంబై వేదికగా ముంబై ఇండియన్స్, యూపీ వారియర్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన ముంబై కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్లో హైదరాబాద్ అమ్మాయి నల్లా క్రాంతి రెడ్డి ముంబై ఇండియన్స్ తరపున అరంగేట్రం చేసింది. అదేవిధంగా స్టార్ పేసర్ ఇస్మాయిల్కు ముంబై విశ్రాంతి ఇచ్చింది. ఆమె స్థానంలో హేలీ మాథ్యూస్ తుది జట్టులోకి వచ్చింది. యూపీ మాత్రం ఎటువంటి మార్పులు చేయలేదు.కాగా యూపీ వారియర్స్ తమ చివరి మ్యాచ్లో ముంబై ఇండియన్స్ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఇప్పుడు అదే జోరును ఈ మ్యాచ్లో కూడా కొనసాగించాలని లానింగ్ సేన ఉవ్విళ్లూరుతోంది.

**తుది జట్లు యుపీ వారియర్జ్:** కిరణ్ నవ్గిరే, మెగ్ లానింగ్ (కెప్టెన్), ఫోబ్ లిచ్ఫీల్డ్, హర్లీన్ డియోల్, శ్వేతా సెహ్రావత్ (వికెట్ కీపర్), క్లో ట్రయాన్, దీప్తి శర్మ, సోఫీ ఎక్లెస్టోన్, ఆశా శోభనా జాయ్, శిఖా పాండే, క్రాంతి గౌడ్

**ముంబై ఇండియన్స్:** హేలీ మాథ్యూస్, గుణాలన్ కమలిని(వికెట్ కీపర్), అమేలియా కెర్, నాట్ స్కివర్-బ్రంట్, హర్మన్ప్రీత్ కౌర్(కెప్టెన్), అమంజోత్ కౌర్, నికోలా కారీ, సజీవన్ సజన, సంస్కృతి గుప్తా, నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ట.

## ఇండియా ఓపెన్‌లో భారత సవాల్ ముగిసింది



న్యూఢిల్లీ: సొంతగడ్డపై జరుగుతున్న ఇండియా ఓపెన్ సూపర్--750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. ఒకే ఒక్కడు లక్ష్యసేన్ మాత్రమే క్వార్టర్ ఫైనల్ చేరగా... అతనూ అంతకుమించి ముందంజ వేయలేకపోయాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో లక్ష్యసేన్ 21-17, 13-21, 18-21తో చైనీస్ తైపీ ప్లేయర్ లిన్ చున్ యి చేతిలో పరాజయం చవిచూశాడు. 2021 ప్రపంచ చాంపియన్ప్ కాంస్య పతక విజేత అయిన లక్ష్యసేన్ ప్రిక్వార్టర్స్లో 21-19, 21-10తో జపాన్ ఆటగాడు కెంట నిషిమోతోపై అలవోక విజయం సాధించాడు. సింగిల్స్లో కిడాంబి శ్రీకాంత్, హెచ్.ఎస్.ప్రణయ్, మాళవిక బన్సోద్ గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్ మ్యాచ్లలో పరాజయంపాలయ్యారు. పురుషుల సింగిల్స్లో క్రిస్టో పొపొవ్ (ఫ్రాన్స్)తో జరిగిన పోరులో శ్రీకాంత్ 14-21, 21-17, 17-21తో ఐదో సీడ్ ఫ్రాన్స్ ప్లేయర్ ధాటికి పరాజయం చవిచూశాడు. ప్రణయ్ కూడా 21-18, 19-21, 14-21తో ఎనిమిదో సీడ్ లోహ్ కియన్ యూ (సింగపూర్) చేతిలో పోరాడి ఓడాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్లో మాళవిక బన్సోద్ 18-21, 15-21తో చైనాకు చెందిన ఐదో సీడ్ హన్ యూవ్ చేతిలో ఓడిపోయింది. మహిళల డబుల్స్ రెండో రౌండ్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జంట 22-20, 22-24, 21-23తో ఏడో సీడ్ లి యిజింగ్--లూయో జుమిన్ (చైనా) చేతిలో పరాజయం చవిచూసింది.

**వివాదాస్పద నిర్ణయంతో.... :** పురుషుల డబుల్స్ రెండో రౌండ్లో మూడో సీడ్ సాత్విక్-చిరాగ్ ద్వయం 27-25, 21-23, 19-21తో ప్రపంచ 22వ ర్యాంకు జోడీ హిరోకి మిదొరికవ-క్యోహే యామషిత (జపాన్) చేతిలో ఓడింది. భారత, జపాన్ జోడీలు అప్పటికే చెరో గేమ్ గెలిచాయి. నిర్ణాయక గేమ్లో హోరీహోరీగా తలపడుతున్నాయి. ఇలాంటి దశలో స్కోరు 15-15 వద్ద దురదృష్టవశాత్తు నెట్కు సాత్విక్ తగిలాడు. దీంతో చైర్ అంపైర్ ప్రత్యర్థి జోడీకి పాయింట్ ఇచ్చాడు. వెంటనే దీనిపై అంపైర్కు సాత్విక్ వివరణ ఇచ్చాడు. చిరాగ్ వీడియో రిఫరల్ను పరిశీలించాలని కోరాడు. కానీ చైర్ అంపైర్ తన నిర్ణయానికే కట్టుబడి ఉండటంతో ఇది భారత జోడీ తిరిగి పుంజుకోకుండా చేసింది. ప్రతీ గేమ్లోనూ అసాధారణ పోరాటపటిమ కనబరిచిన అగ్రశ్రేణి భారత ద్వయం ఇంత జరిగినా కూడా తమ పరాజయానికి సాకుగా ఈ ప్రతికూలతను చెప్పనేలేదు. కీలకమైన సమయంలో ప్రత్యర్థి జోడీనే తమకన్నా మిన్నగా పాయింట్లు సాధించడం వల్లే ఓడిపోయామని సాత్విక్ జంట మ్యాచ్ ముగిసిన అనంతరం వెల్లడించింది.

### గుజరాత్‌పై ఆర్‌సీబీ 32 రన్స్ విజయం

## హ్యాట్రిక్ విక్టరీ

- 182 లక్ష్యంతో గుజరాత్ ఆలౌట్
- ఆర్‌సీబీ వరుసగా మూడో విజయం
- పవర్‌ప్లే కష్టాల్ని దాటుకుని ఆర్‌సీబీ ఘన ప్రదర్శన



డబ్ల్యూపీఎల్-4లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. శుక్రవారం జరిగిన మ్యాచ్లో గుజరాత్ జెయింట్స్ను 32 పరుగుల తేడాతో ఓడించిన ఆర్సీబీ, ఈ సీజన్లో వరుసగా హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. ఇక, మొదట బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. రాధ యాదవ్ (47 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సలతో 66 పరుగులు) హాఫ్ సెంచరీ చేసి జట్టులో కీలక ఇన్నింగ్ ఆడింది. ఆమెకు తోడుగా రిచా ఘోష్ (28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సు) 44 పరుగులు సాధించగా, నదైన్ డిక్లెర్క్ 12 బంతుల్లోనే 26 పరుగులతో చెలరేగింది. అయితే, ఆర్సీబీ ఇన్నింగ్స్ ఆరంభంలోనే తడబడింది. పవర్ప్లేలోనే 5.3 ఓవర్లకు 43 పరుగులకే కీలకమైన నాలుగు వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో పడింది. గ్రేస్ హారిస్, హేమలత, కెప్టెన్ స్మృతి మంధాన, గౌతమి నాయక్ త్వరగానే పెవిలియన్ కి చేరారు. ఈ దశలో రాధ యాదవ్, రిచా ఘోష్ ఇద్దరు కలిసి ఇన్నింగ్స్ను నిలబెట్టి జట్టును గాడిలో పెట్టారు. ఇక, 182 పరుగుల లక్ష్యంతో చేధనకు దిగిన గుజరాత్ జెయింట్స్ 18.5 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌటైంది. భార్తీ ఫుల్మాలి 20 బంతుల్లో 39 పరుగులు చేసి టాప్ స్కోరర్గా నిలవగా.. గుజరాత్ 3.4 ఓవర్లకు 34/0తో మంచి ఆరంభం చేసినప్పటికీ, ఆ తర్వాత వికెట్ల పతనం స్టార్ట్ అయింది. బెత్ మూనీ, కనిక, కెప్టెన్ ఆష్లీ గార్డ్నర్, జార్జియా వేర్హామ్ వరుసగా ఔటవ్వడంతో 10.4 ఓవర్లకు 70/5గా ఉంది. ఇక, ఈ సమయంలో భార్తీ ఫుల్మాలి అటాకింగ్ బ్యాటింగ్ చేసినా, కీలక సమయంలో శ్రేయాంక పాటిల్ కాష్వీని ఔట్ చేసి మ్యాచ్ను ఆర్సీబీ వైపు తిప్పేసింది. అనంతరం భార్తీని లారెన్ బెల్ బౌలింగ్ లో వికెట్ సమర్పించుకోవడంతో గుజరాత్ ఆశలు పూర్తిగా దెబ్బతిన్నాయి. శ్రేయాంక పాటిల్ 23 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించింది. లారెన్ బెల్ 3 వికెట్లు తీసుకుంది. కాగా, నాలుగు మ్యాచ్లు ఆడిన గుజరాత్ జెయింట్స్కు ఇది వరుసగా రెండో పరాజయం కాగా, ఆర్సీబీ మాత్రం అద్భుతమైన ఫామ్తో టోర్నీలో దూసుకెళ్తోంది.

### స్మిత్-బాబర్ మిడ్పిచ్ డ్రామా

## సిక్సర్స్‌తో స్మిత్ సూపర్ సెంచరీ



స్టీవ్ స్మిత్ బాబర్ ఆజం : బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్)లో మరో ఉత్కంఠభరిత మ్యాచ్ అభిమానులను అలరించింది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదికగా జరిగిన సిడ్నీ సిక్సర్స్, సిడ్నీ థండర్ మ్యాచ్లో పరుగుల వరద పారింది. ముఖ్యంగా ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్లు డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్ తమ బ్యాటింగ్తో అభిమానులను ఉర్రూతలూగించారు. అయితే ఈ మ్యాచ్లో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. సిక్సర్స్ ఇన్నింగ్స్ సమయంలో స్టీవ్ స్మిత్, బాబర్ అజామ్ మధ్య చోటుచేసుకున్న డ్రామా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**వార్నర్ వీర విహారం- కానీ వృథా :** ఆ మ్యాచ్లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సిడ్నీ థండర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఒంటరి పోరాటం చేశాడు. కేవలం 65 బంతుల్లో 110 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్లో 11 ఫోర్లు, 4 సిక్సర్లు ఉండటం విశేషం. అయితే వార్నర్కు మిగతా బ్యాటర్ల నుంచి సరైన సహకారం లభించలేదు. దీంతో భారీ స్కోరు సాధించే అవకాశం ఉన్నప్పటికీ థండర్ జట్టు 189 పరుగులకే పరిమితమైంది.

**స్మిత్- బాబర్ ఓపెనింగ్ పార్టనర్ షిప్ :** 190 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సిడ్నీ సిక్సర్స్కు స్టీవ్ స్మిత్, పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ శుభారంభం అందించారు. తొలి నుంచే థండర్ బౌలర్లపై ఆధిపత్యం చెలాయించారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్కు 141 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. స్మిత్ అగ్రెసివ్గా ఆడితే, బాబర్ క్రీజ్లో నిలబడి క్లాసికల్ షాట్లతో స్కోరుబోర్డు ముందుకు నడిపించాడు.

**11వ ఓవర్లో టెన్షన్:** మ్యాచ్ 11వ ఓవర్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. స్పిన్నర్ క్రిస్ గ్రీన్ వేసిన ఓవర్లో బాబర్ వరుసగా మూడు డాట్ బాల్స్ ఎదుర్కొన్నాడు. ఓవర్ చివరి బంతికి లాంగ్- ఆన్ వైపు బంతిని నడిపి సింగిల్ తీసేందుకు ప్రయత్నించాడు. అయితే నాన్-స్ట్రైకర్ ఎండ్లో ఉన్న స్టీవ్ స్మిత్ ఆ సింగిల్ను నిరాకరించాడు. దీంతో బాబర్ అజామ్ అసంతృప్తిగా కనిపించాడు.

**పవర్ సర్జ్ వ్యూహమే కారణం :** ఈ సింగిల్ నిరాకరణ వెనుక స్మిత్ స్పష్టమైన వ్యూహం ఉంది. బిగ్ బాష్ లీగ్లో ఉండే పవర్ సర్జ్ సమయంలో (రెండు ఓవర్లు) కేవలం ఇద్దరు ఫీల్డర్లు మాత్రమే అవుట్ ఫీల్డ్లో ఉండే అవకాశం ఉంటుంది. ఆ పవర్ సర్జ్ను షార్ట్ బౌండరీ వైపు స్ట్రైక్లో ఉండి యూజ్ చేసుకోవాలనేది స్మిత్ ప్లాన్. అందుకే అతడు సింగిల్ను నిరాకరించి స్ట్రైక్ తన వద్దే ఉంచుకున్నాడు.

**ఒకే ఓవర్లో 32 పరుగులు :** స్మిత్ ప్లాన్ ఎంత కచ్చితంగా పనిచేసిందో తర్వాతి ఓవర్లోనే తెలిసింది. రయాన్ హాడ్లీ వేసిన 12వ ఓవర్లో స్టీవ్ స్మిత్ ఊచకోత కోశాడు. వరుసగా నాలుగు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. దీనికి తోడు నో బాల్, వైడ్ రూపంలో అదనపు పరుగులు రావడంతో ఆ ఓవర్లో మొత్తం 32 పరుగులు వచ్చాయి. ఇది బిగ్ బాష్ చరిత్రలోనే అత్యంత ఎక్కువ పరుగులు వచ్చిన ఓవర్గా నిలిచింది.

**బాబర్ ఔట్ :** అయితే 13వ ఓవర్లో తిరిగి స్ట్రైక్కు వచ్చిన బాబర్ అజామ్ మొదటి బంతికే ఔటయ్యాడు. నాథన్ మెక్ఆండ్రూ వేసిన బంతిని కట్ చేయబోయి వికెట్లపై పడేలా చేశాడు. 39 బంతుల్లో 7 ఫోర్ల సాయంతో 47 పరుగులు చేసిన బాబర్ నిరాశతో పెవిలియన్ చేరాడు. వెళ్లే సమయంలో బౌండరీ కుషన్ను బ్యాట్తో కొట్టడం అతడి అసహనాన్ని స్పష్టంగా చూపించింది. ఇక స్టీవ్ స్మిత్ మాత్రం తగ్గలేదు. కేవలం 41 బంతుల్లోనే మెరుపు సెంచరీ సాధించాడు. మొత్తం ఇన్నింగ్స్లో 5 ఫోర్లు, 9 సిక్సర్లు బాదాడు. అతడి విధ్వంసకర ఇన్నింగ్స్తో సిడ్నీ సిక్సర్స్ జట్టు 17.2 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

**మ్యాచ్ తర్వాత స్మిత్ వ్యాఖ్యలు :** మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ స్టీవ్ స్మిత్ ఈ ఘటనపై స్పందించాడు. "పవర్ సర్జ్ను సరైన సమయంలో తీసుకోవాలనుకున్నాను. షార్ట్ బౌండరీకి హిట్టింగ్ చేయాలనే ప్లాన్ ఉంది. సింగిల్ను తిరస్కరించాను. బాబర్ అప్పుడు కొంచెం అసంతృప్తిగా ఉన్నట్టు అనిపించింది. హ్యాపీగా ఉన్నాడని చెప్పలేను" అంటూ నవ్వుతూ చెప్పాడు. మొత్తానికి, మిడ్పిచ్ డ్రామా జరిగినప్పటికీ స్మిత్ ప్లాన్ సక్సెస్ అయింది. సిడ్నీ సిక్సర్స్కు స్మిత్ సూపర్ సెంచరీతో ఘన విజయం దక్కింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044

# సూర్య సినిమా

## 200 మిలియన్ల వ్యూస్‌తో పెద్ది చికిరి చికిరి సాంగ్



• రాచ్ చరణ్

రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం పెద్ది. బుచ్చి బాబు సనా దర్శకత్వం వహిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ స్పోర్ట్స్ డ్రామా. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ చికిరి చికిరి తో మ్యూజిక్ ప్రమోషన్స్ అద్భుతంగా ప్రారంభించింది. ఈ ట్రాక్ ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టింది. ఐదు భాషలలో 200 మిలియన్లకు పైగా వ్యూస్ కు చేరుకుంది. ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందించిన ఈ పాట అదిరిపోయే బీట్, ఎనర్జీ, ఫెస్టివల్ వైబ్, రామ్ చరణ్ వైరల్ డ్యాన్స్ తో మెస్మరైజ్ చేసింది.'చికిరి చికిరి' ఇప్పటికే భారీ రిపీట్ వాల్యూను సాధిస్తూ 2 మిలియన్‌కు పైగా లైక్స్‌ను, మ్యూజిక్ ప్లాట్‌ఫాంలలో 60 మిలియన్‌కు పైగా ఆడియో స్ట్రీమ్స్‌ను రాబట్టి చార్ట్‌లను ఏలుతోంది. ఈ పాట వైరల్ తుఫాను సోషల్ మీడియాను ముంచెత్తింది. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రి మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించిన ఈ చిత్రంలో జాన్వి కపూర్ హీరోయిన్. మార్చి 27న పెద్ది గ్రాండ్ పాన్-ఇండియా థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమవుతోంది.


## 'యుఫోరియా' లోని క్యారెక్టర్స్‌కు ఆడియన్స్ కనెక్ట్ అవుతారు

**- గుణ శేఖర్**



గుణ శేఖర్ రూపొందించిన లేటెస్ట్ మూవీ 'యుఫోరియా'. నూతన నటీనటులతో గుణ శేఖర్ నేటి యూత్‌కి, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కనెక్ట్ అయ్యేలా వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నీలిమ గుణ, యుక్తా గుణ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో భూమిక చావ్లా, గౌతమ్ వాసుదేవ్ మీనన్, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లిఖిత యలమంచలి ముఖ్య పాత్రల్ని పోషించారు. సమాజంలో యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ సమస్యలు, క్రైమ్ నేపథ్యంతో చాలా రా అండ్ ఇంటెన్స్‌గా గుణశేఖర్ ఈ చిత్రాన్నితెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. గుణశేఖర్ మాట్లాడుతూ.."మా అమ్మాయి నీలిమా ఎప్పుడూ ఇంత ఎమోషన్ అవదు. కానీ ఇప్పుడు ట్రైలర్ చూసి ఎమోషన్ అయిందంటే.. ఈ కథ అంతగా ఇంపాక్ట్ చేసింది. మా కుటుంబం మొత్తం ఈ స్టోరీకి కనెక్ట్ అయింది. అలాగే మీ అందరికీ ఈ సినిమా ఎమోషన్ కనెక్ట్ అవుతుంది. ఈ సినిమా అందరూ కొత్తవాళ్లతో చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం. ఆడియన్స్ ఈ క్యారెక్టర్స్‌కు సులభంగా కనెక్ట్ అవుతారు. కథలో ఎడాలసెన్స్ అనేది చాలా కీలకం. అందుకోసమే టీనేజర్స్‌ను తీసుకున్నాం. పొన్నియన్ సెల్వన్‌లో చేసిన సారా అర్జున్‌ను తీసుకున్నాం. ఆమె ఉంటేనే ఈ సినిమా చేద్దామని నీలిమ అంది. తల్లి పాత్రకు భూమిక అనుకోగానే నేను వద్దన్నాను. ఆమెను తల్లి పాత్రలో చూడడం నాకు నచ్చదు. కానీ యంగ్ మదర్ కావాలని నీలిమ చెప్పడంతో ఆమెకు కథ చెప్పాము. ఒక్కడు సినిమాతో ఎంతమంచి గుర్తింపు వచ్చిందో దానికి రెట్టింపు పేరు ఈ సినిమాతో వస్తుందని చెప్పాను. 2026 చాలా నవ్వులతో స్టార్ట్ అయింది. అందుకే నెక్స్‌ట్ మంత్ ఫిబ్రవరి 6న ఒక స్పెషల్ మూమెంట్ కోసం మా యుఫోరియా సినిమాను తీసుకొస్తున్నాం. ఇది అందరూ కుటుంబంతో కలిసి చూడాల్సిన చిత్రం" అని చెప్పారు.

## స్పిరిట్ డేట్ కన్‌ఫర్మ్



సంక్రాంతికి రాజాసాబ్‌తో ప్రేక్షకులను పలకరించిన ప్రభాస్ ప్రస్తుతం స్పిరిట్‌తో బిజీగా ఉన్నారు. వరుస విజయాలతో దూసుకెళుతున్నదర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ న్యూ ఇయర్ కి పవర్ ఫుల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ప్రభాస్‌ను రా, ఫిల్టర్ చేయని అవతార్‌లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ వైరల్ గా మారింది. మేకర్స్ ఇప్పుడు థియేటర్ రిలీజ్ డేట్ ని ఖరారు చేశారు. వచ్చే ఏడాది సమ్మర్ రేస్‌ను కిక్ స్టార్ట్ చేస్తూ స్పిరిట్ మార్చి 5, 2027న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రీ హీరోయిన్ గా నటిస్తుండగా ప్రకాష్ రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. భద్రకాళి పిక్చర్స్, టి-సిరీస్ ఫిల్మ్స్ సంయుక్తంగా భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ దశలో వుంది. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడతో పాటు చైనీస్, జపనీస్, కొరియన్ మొత్తం 8 భాషల్లో యూనివర్సల్‌గా రిలీజ్ కానుంది.

## ఆరేళ్ల తర్వాత నాకు సంతృప్తిని ఇచ్చిన సంక్రాంతి



సంక్రాంతికి థియేటర్లలో నవ్వుల వర్షం కురిపిస్తూ సంచలన విజయం దిశగా దూసుకుపోతున్న చిత్రం అనగనగా ఒక రాజు. నవీన్ పొలిశెట్టి కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని.. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. అనగనగా ఒక రాజు చూసిన ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.41.2 కోట్ల భారీ వసూళ్లతో సంచలనం సృష్టించింది ఈ చిత్రం. ఈ సందర్భంగా నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ... ఆరేళ్ళ తర్వాత నాకు సంతృప్తిని ఇచ్చిన సంక్రాంతి ఇది. 2020లో వచ్చిన అల వైకుంఠపురములో సినిమా తర్వాత ఆ స్థాయి తృప్తిని ఇచ్చిన సంక్రాంతి ఇది. ఈ సంక్రాంతికి ఇంతటి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు అన్నారు.

## హిట్ కొడతానని చెప్పి హిట్ కొట్టాను

**- శర్వా**



శర్వా సంక్రాంతి బ్లాక్ బస్టర్ నారీ నారీ నడుమ మురారి. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటించారు. జనవరి 14న విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సంక్రాంతి విన్నర్ గా నిలిచింది. ఈ సందర్భంగా మేకర్స్ సంక్రాంతి విన్నర్ మీట్ నిర్వహించారు. హీరో శర్వా మాట్లాడుతూ... ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పాను. చెప్పి కొట్టాను. ఇది గర్వంతోనో పొగరుతో మాట్లాడటం లేదు. చాలా హంబుల్ గా చెప్తున్నాను. హిట్టు కొడతానని అంత నమ్మకంగా చెప్పడానికి కారణం ఈ కథ. రామ్, నందు, భాను వాళ్లు రాసిచ్చిన కథ మొదటి రోజు నుంచే నాకు ఎంతో నమ్మకాన్ని కలిగించింది. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ చేసినా బ్లాక్ బస్టర్ అవుతుందని అనిల్ గారికి ముందే చెప్పాను. సంక్రాంతి అనేది రెవెన్యూ పరంగా 40, 50% పెరుగుతుంది. నేను కూడా సంక్రాంతికి రావాలనుకున్నాను. దాన్ని నెరవేర్చింది అనిల్ గారే.

## భర్త మహాశయులకు విజ్ఞప్తి బ్లాక్ బస్టర్



మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి. కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ లో డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటించారు. జనవరి 13న గ్రాండ్‌గా విడుదలైన ఈ సినిమా సంక్రాంతి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ... సినిమా చాలా అద్భుతంగా ఉంది. సంక్రాంతికి ఫుల్ ఎంటర్‌టైన్మెంట్. అన్ని సినిమాలతో పాటు మా సినిమా కూడా చాలా బాగుంది. ఈ సినిమాని హిట్ చేసిన ప్రేక్షక మహాశయులకు కృతజ్ఞతలు. సినిమాకి ఇంకా చాలా మంచి రన్ ఉంటుంది. డింపుల్ క్యారెక్టర్ అద్భుతంగా చేసింది. తన పాత్రకి చాలా మంచి పేరు వచ్చింది. అలాగే ఆషిక కూడా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. అందరు కూడా కామెడీ చాలా ఆర్గానిక్ గా ఉందని చెప్తున్నారు. డైరెక్టర్ కిషోర్ కి ఆర్గానిక్ కామెడీ టైమింగ్ ఉంది.

## 1980 బ్యాక్‌డ్రాప్‌లో 'రామ్ భజరంగ్'




రాజ్ తరుణ్, సందీప్ మాధవ్ హీరోలుగా నటిస్తున్న 'రామ్ భజరంగ్' సినిమాకు సి.హెచ్. సుధీర్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తయింది. సిమ్రత్ కౌర్, 'బిచ్చగాడు' ఫేమ్ సట్న టీటస్, ఛాయా దేవి, మనసా రాధాకృష్ణన్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాలో రాజా రవీంద్ర, రవి శంకర్, కమల్, షఫీ, శివరామరాజు వెంకట్, ధనరాజ్, రచ్చ రవి, రాకేశ్, ఐశ్వర్య ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. 1980 బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమాలో యాక్షన్‌తో పాటు ఫ్యామిలీ ఎలిమెంట్స్ అద్భుతంగా ఉంటాయని, 2026లో ఐదు భాషల్లో (తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ) ఈ సినిమాను విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. నిర్మాతలు స్వాతిసుధీర్, డాక్టర్ రవి బాల నిర్మిస్తున్నారు. వెంకట్ మాట్లాడుతూ...ఈ సినిమాలో ఒక డిఫరెంట్ రోల్ లో నటించాను, నెగిటీవ్ షేడ్స్ ఉన్న ఈ పాత్ర మీ అందరికి నచ్చుతుంది, డైరెక్టర్ సుధీర్ రాజ్ ఈ సినిమాను చాలా బాగా డైరెక్ట్ చేశారు. చాలా వైడ్ అండ్ వైలెంట్ రోల్ నాకు డైరెక్టర్ గారు ఇచ్చారు అన్నారు.

## విజయ్, సమంతల పోలీసోడు



విజయ్, సమంత జంటగా, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో వి క్రియేషన్స్ పతాకంపై కలైపులి థాను నిర్మించిన తమిళ చిత్రం 'తెరి' ఘన విజయం సాధించింది. తెలుగులో 'పోలీసోడు' పేరుతో అనువాదమై ప్రేక్షకుల హృదయాలను దోచుకుని సూపర్ హిట్ చిత్రంలా నిలిచింది. ఈ చిత్రం మరోసారి వెండితెరపై సందడి చేయడానికి సిద్ధమైంది. ఈ నెల 23న రీ-రిలీజ్ కానుంది. ఇప్పటికే రీ-రిలీజ్ వార్తతో సోషల్ మీడియాలో భారీ స్పందన వస్తుండగా, విజయ్ అభిమానులతో పాటు సినిమా ప్రేమికులు మరోసారి ఈ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను థియేటర్లలో చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తండ్రికూతురు అనుబంధం, పోలీస్ బ్యాక్‌డ్రాప్, భావోద్వేగాలు, యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్‌ను సమపాళ్లలో మేళవించి అట్లీ ఈ 'పోలీసోడు' చిత్రాన్ని రూపొందించారు. విజయ్ ద్విపాత్రాభినయంలో మెప్పించగా, సమంత పాత్ర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ చిత్రం మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

## ఆజ్ కీ రాత్ సాంగ్‌కి అరుదైన రికార్డు



మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా తన గ్లామర్, డ్యాన్సులతో అందరినీ షేక్ చేసిన సాంగ్ ఆజ్ కీ రాత్. 2024లో బాలీవుడ్ లో వచ్చిన స్త్రీ2 సినిమా బ్లాక్ బస్టర్ గా నిలవడానికి ఈ పాట కూడా ఒక కారణం. సోషల్ మీడియాలో రీల్స్ రూపంలో మోత మోగించిన ఈ సాంగ్, ఇప్పుడు యూట్యూబ్ లో ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. తాజాగా ఆజ్ కీ రాత్ వీడియో సాంగ్ 100 కోట్ల వ్యూస్ ను క్రాస్ చేసింది. మొదటి వ్యూ నుంచి 1 బిలియన్ వ్యూస్ వరకు.. ఆజ్ కీ రాత్ సాంగ్ అరుదైన రికార్డును అందుకున్న కారణంగా తమన్నా సోషల్ మీడియాలో తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన ఆనందాన్ని తెలియచేస్తూ తమన్నా ఓ వీడియోను పోస్ట్ చేయగా, ఆ వీడియోలో సాంగ్ షూటింగ్ నాటి బిహైండ్ సీన్స్ క్లిప్స్ ను షేర్ చేశారు. ఈ సాంగ్ ఫస్ట్ వ్యూ నుంచి 1 బిలియన్ వ్యూస్ వరకు ఎంతో ప్రేమను కురిపించినందుకు తమన్నా అందరికీ థ్యాంక్స్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు. భారీ కలెక్షన్లను అందుకున్న స్త్రీ2 తమన్నా పోస్ట్ చేసిన వీడియోలో షాట్ పూర్తయ్యాక కొరియోగ్రాఫర్ విజయ్ గంగూలీ చాలా బాగా వచ్చింది. కానీ మరో టేక్ చేద్దామా అనగా, తమన్నా సరదాగా నో అని అరిచిన క్లిప్ ఇప్పుడు ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక సినిమా విషయానికొస్తే రాజ్‌కుమార్ రావు, శ్రద్ధా కపూర్ జంటగా నటించిన స్త్రీ సినిమాకు అమర్ కౌశిక్ దర్శకత్వం వహించగా, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను అందుకుని ఆ ఏడాదిలోని అతి పెద్ద హిట్లలో ఒకటిగా నిలిచింది. ఈ పాటకు సచిన్- జిగర్ మ్యూజిక్ అందించగా, మధుబంతి బాగ్చి, దివ్య కుమార్ ఆలపిచారు. అమితాబ్ భట్టాచార్య ఆజ్ కీ రాత్ సాంగ్ కు సాహిత్యం అందించారు. ఇక తమన్నా విషయానికొస్తే ఆమె ప్రస్తుతం సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా దీపక్ మిశ్రా దర్శకత్వంలో తెరకెక్కుతున్న వీవీఏఎన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్ అనే మూవీని రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు. మే 15న ఈ సినిమా రిలీజ్ కానుంది.

• తమన్నా భాటియా

## వైల్డ్ ఫస్ట్‌లుక్ స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్



పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతి పాన్-ఇండియా వెంచర్ పూరిసేతుపతి ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ దశలో ఉంది. షూటింగ్ భాగం ఇప్పటికే పూర్తయింది. విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా, మేకర్స్ ఈ చిత్రం టైటిల్, ఫస్ట్-లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. స్లమ్ డాగ్ అనే పవర్ ఫుల్ టైటిల్ తో, 33 టెంపుల్ రోడ్ అనే ట్యాగ్ లైన్ తో వస్తున్న ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో విజయ్ సేతుపతి వైల్డ్ అవతార్ లో , ఇంటెన్స్ లుక్ లో కనిపించారు. పొగమంచుతో కప్పబడిన మురికివాడలో గజిబిజిగా ఎగురుతున్న డబ్బు కుప్పల మధ్య, పెద్ద కొడవలిని పట్టుకుని కనిపించడం అదిరిపోయింది. ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ కి టైటిల్, ఫస్ట్ లుక్ భారీ హైప్ ని క్రియేట్ చేశాయి. విజయ్ సేతుపతి సరసన సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, టబు, దునియా విజయ్ కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ లు హ్యూమరస్ పాత్రల్లో నటిస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044